


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 17 | ఆగస్టు | 2025 | పేజీలు : 16


# గోకుల కృష్ణా.. గోపాల కృష్ణా





కృష్ణం వందే జగద్గురుం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

భక్తులతో కిట కిటలాడిన ఆలయాలు

ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు

ఉత్సాహంగా ఉట్టి కొట్టిన యవకులు



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఆగస్టు 16, మేజర్ న్యూస్...

శ్రీ కృష్ణుడి జన్మదిన వేడుకలు శనివారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అంబరాన్నంటాయి. కృష్ణుడు, రాధ, గోపికల వేషధారణతో చిన్నారుల సందడి... ఉట్టి గొట్టేందుకు యువకుల ఉత్సాహం.... శ్రీ కృష్ణ మందిరాల్లో భక్తుల ప్రత్యేక పూజలు....సాంస్కృతిక కార్యక్రమాలు... ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు మిన్నంటాయి. వేకువ జాము నుండే భక్తులు ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ కృష్ణ మందిరంలో స్వామి వారిని ప్రత్యేకంగా ఆలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. సాయంకాలం భక్తులు కోలాటంతో శోభాయాత్ర నిర్వహించారు. గ్రామాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణతో

మిగతా 2లో..

## మేడారంలో అభివృద్ధి శూన్యం



కోట్ల రూపాయలు నిధులు తెచ్చామని గొప్పలు

వరదల వల్ల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

మేడారంలో దెబ్బతిన్న పంట పొలాలు పరిశీలన

మంత్రి సీతక్క ఓట్లు వేయించుకోవడం కాదు మేడారం గ్రామాన్ని అభివృద్ధి చేయాలి

జంపన్న వాగుకు ఉన్న కరకట్టను ఎత్తుకు పెంచాలి

బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి మాజీ జెడ్పీ చైర్ పర్సన్ బడె నాగజ్యోతి

2 లో

## వరంగల్ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటాం

మంత్రి కొండా సురేఖ



8 లో

ధర్మ పరిరక్షణకు రక్షణ కవచంగా నిలిచిన

## భగవంతుడు శ్రీకృష్ణుడు

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి రాష్ట్ర వేడుకలు

ఉత్తర తెలంగాణ కేంద్రంగా గొల్లకురుమల సాంస్కృతిక సమ్మేళనం

ముఖ్య అతిథిగా హాజరైన హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

జానపద కళాకారుల ప్రదర్శనతో శ్రీకృష్ణుని శోభాయాత్ర



2 లో

## పరవళ్ళు తొక్కుతున్న భీముని పాద జలపాతం

భారీ వర్షాల కారణంగా... పర్యాటకులకు అనుమతి లేదు



2 లో

## భారీ వర్షాలతో మేడారం రాకపోకల్లో మార్పు





## గోకుల కృష్ణా.. గోపాల కృష్ణా

మొదటి పేజీ తరువాయి..

ఆకట్టుకున్నారు. యువకులు ఉత్సాహం గా ఉట్టి కొట్టి రంగులు చల్లుకున్నారు. నగరాలలో పలు కూడళ్ల లో ఉట్టి గొట్టే కార్యక్రమాల్లో భక్తులు, జనం , యువత , స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పరవళ్ళు తొక్కుతున్న భీముని పాద జలపాతం



గూడూరు ఆగస్టు 16 మేజర్ న్యూస్( సూర్య): మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోభీమునిపాదం జలపాతం శుక్రవారం రాత్రి కురిసిన అతి భారీ వర్షాన్ని వరద ఉద్రిక్తత తో పరవళ్ళు తొక్కుతుంది వరద ఉద్రిక్తత పెరగడంతో పర్యాటకులకు ఎలాంటి అనుమతి లేదని అటవీ శాఖ అధికారులు తెలిపారు.

## భారీ వర్షాలతో మేడారం రాకపోకల్లో మార్పు



గోవిందరావుపేట, ఆగస్టు 16 (మేజర్ న్యూస్ సూర్య): పస్రా నుండి మేడారం వెళ్లే దారిలో ప్రాజెక్ట్ నగర్ దాటినాక బాంబులమోరి, యాసంగి తోగు దగ్గర నిన్నటి నుండి కురుస్తున్న వర్షానికి రోడ్డు మీద నుండి నీటి ప్రవాహం ఎక్కువగా ఉందని మేడారం వెళ్ళాలి అనుకునే వారు పస్రా నుండి నార్లపూర్ మీదుగా కాకుండా పస్రా నుండి తడ్వాయి మీదుగా మేడారం వెళ్లాలని పస్రా అచ్చ కమలాకర్ ప్రజలకు, మేడారం తల్లి వచ్చే భక్తులకు విజ్ఞప్తి చేసారు. ప్రజలందరు గమనించగలరు. రోడ్లు దాటే సమయంలో ఎవరికైనా ఏదయినా ఇబ్బంది కలిగితే పస్రా పోలీస్ స్టేషన్ కి తెలుపగలరు పస్రా పోలీస్ స్టేషన్ ఫోన్ నంబర్స్ 8712670085, 8712670986 లేదా డయల్ 100 కి కాల్ చేయాలని పసరా ఎస్సై అచ్చ కమలాకర్ సూచించారు.



## ధర్మ పరిరక్షణకు రక్షణ కవచంగా నిలిచిన

# భగవంతుడు శ్రీకృష్ణుడు

హనుమకొండ , ఆగస్టు 16 మేజర్ న్యూస్ సూర్య: ఉద్యమాల పురిటి గడ్డ ఓరుగల్లులో 'యాదవ వెల్ఫేర్ ట్రస్ట్-వరంగల్' వేదికగా కుడా మాజీ చైర్మన్ ఎస్. సుందర్ రాజ్ ఆధ్వర్యంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో ఉత్తర తెలంగాణ వేదికగా గొల్లకురుమల ఐక్యతను చాటేలా ఈ గొల్లకురుమ సాంస్కృతికం సమ్మేళనాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. జానపద కళాకారుల ప్రదర్శన, మహిళల బోనాలతో హనుమకొండలోని గోకుల్ నగర్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా కాళోజీ కళాక్షేత్రం వరకు వేలమందితో శ్రీ కృష్ణుడి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు.రెండువేల మంది గొల్ల కురుమల యువత ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు. అనంతరం కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించిన ఈ వేడుకలకు హర్యానా మాజీ గవర్నర్, మాజీ కేంద్ర మంత్రి దత్తాత్రేయ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాకారులు వేడుకల్లో గొల్లకురుమ సంస్కృతి సంప్రదాయాలను కళ్లకు కట్టేలా ప్రదర్శనలు ఇచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జనగాం, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాలకు చెందిన గొల్లకురుమలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కుల, మత, వర్గాలకు అతీతంగా ప్రజలు ఈ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగస్వాములు అయ్యారు. ఈ సందర్భంగా యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షుడు సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో మూడో సారి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించామని తెలిపారు. కురుక్షేత్ర యుద్ధాన్ని నడిపి ధర్మ పరిరక్షణకు రక్షణ కవచంగా నిలిచి భగవత్ బంధువుడిగా నిలిచిన శ్రీక్రుష్ణుడు గొల్లకురుమల రక్త బాంధవుడని, ఆ పరమాత్ముడి డీఎన్ఏ, మా డీఎన్ఏ ఒక్కటే నని సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. దేశంలోనే అతి విశిష్టమైన అనంత పద్మనాభ స్వామి దేవాలయ నిర్మాణ ఘనత యాదవులదయితే, కలియుగ క్షేత్రం తిరుమల తిరుపతిలో తొలి దర్శనం యాదవులదే కావడం, గొల్కొండ కేంద్రంగా రాజ్యపాలన చేయడం ఈ జాతి విశిష్టతకు అద్దం పడుతోందని అన్నారు. సమాజ గమనంలో గొల్లకురుమల ఐక్యత అత్యవసరమైందని, అన్ని వర్గాలతో మమేకమవుతూ హైందవ సంస్కృతిని, గొల్లకురుమల సాంస్కృతిక వైభవాన్ని మేళవించి భావి సమాజ నిర్మాణానికి పునాది వేయాల్సిన పరిస్థితి ఆవశ్యమైందని సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్,మాజీ చీఫ్ విప్ వినయభాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు ఎం. ధర్మారావు,వన్నాల శ్రీరాములు, కొండేటి శ్రీధర్,గొర్రెల, మేకల పెంపకందారుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ కన్నెబోయిన రాజయ్య యాదవ్, మాజీ జెడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు, బీజేపీ నాయకులు రావు పద్మారెడ్డి, గంటా రవికుమార్, అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గిరబోయిన రాజయ్య యాదవ్, యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యుడు కెంచ కుమారస్వామి, కార్పొరేటర్ జక్కుల రమా రవీందర్,అశోక్, సినీ, టీవి కళాకారులు కోమలి, మల్లిక్ తేజ, యశోద, నక్క శ్రీకాంత్,అనిత,లావణ్య,మౌనిక,యాదవ మహాసభ నాయకులు పాల్గొన్నారు.





# మేడారంలో అభివృద్ధి శూన్యం



తాడ్వాయి ఆగస్టు15మేజర్ న్యూస్ సూర్య : భారీ వర్షాల కారణంగా పెద్ద మొత్తంలో పంటలకు నష్టం వాటిల్లిందని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి తెలిపారు.శనివారం మండలంలోని మేడారం గ్రామంలో ఆమె గ్రామస్తులతో కలిసి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జంపన్న వాగు పొంగిపొర్లడం వల్ల మేడారం చుట్టుపక్కల గల పంట పొలాలు భారీగా దెబ్బతిన్నాయని, రైతులు పుట్టెడు దుఃఖంలో ఉన్నారని, పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.మేడారం దగ్గర ఉన్న జంపన్న వాగుకు కరకట్ట ఎత్తు పెంచి చుట్టుపక్కల ఉన్న పంట పొలాలను సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు నీళ్లు రాకుండా చేసే బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదని ఆమె అన్నారు. మంత్రి సీతక్క కోట్ల రూపాయల నిధులు తెచ్చామని గొప్పలు చెప్పుకోవడమే తప్ప మేడారంలో అభివృద్ధి శూన్యమని ఆమె ఎద్దేవా చేశారు. ఇక్కడి ప్రజల ఓట్లు వేసుకొని గెలిచిన తర్వాత ఈ ప్రాంతానికి ఏమి అభివృద్ధి చేశారో ఈ ప్రాంత ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు,వడ్డెర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దండుగుల మల్లయ్య,జిల్లా నాయకులు ఎట్టి జగదీష్,మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిడం బాబురావు, మండల యూత్ అధ్యక్షులు కోట సురేష్,గ్రామకమిటి అధ్యక్షులు గజ్జెల సమ్మయ్య,సీనియర్ నాయకులు,ఎండీ రఫిక్, సిద్దబోయిన నర్సింగరావు,ఇర్ప విజయ,మాదరి కేశవరావు, వాల్లేపు సారయ్య,గుర్రాల రాజిరెడ్డి, మెండు సమ్మిరెడ్డి, బేండల నర్సయ్య,మాజీ వార్డ్ నెంబర్ ఇప్ప సతీష్,యూత్ నాయకులు ఆలం అర్జున్,చిడం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే దుగ్యాల సేవలు చిరస్మరణీయం

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి

తొర్రూర్ ఆగస్టు 16 మేజర్ న్యూస్ (సూర్య) : చెన్నూరు మాజీ ఎమ్మెల్యే దివంగత నేత దుగ్యాల శ్రీనివాసరావు సేవలు చిరస్మరణీయం అని తొరూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో దుగ్యాల శ్రీనివాసరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వెల్తూరి మల్లేశం, మిట్ట కోల లక్ష్మణ్ అధ్యక్షతన మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి రాజశేఖర్





రెడ్డి సారథ్యంలో దుగ్యాల శ్రీనివాసరావు వేలకోట్ల రూపాయలు తెచ్చి పాత చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తొర్రూర్ మండలంలో కోర్టు డిగ్రీ కాలేజ్ సెంట్రల్ లైటింగ్, తదితర అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి రైతుల కోసం సబ్ స్టేషన్ల నిర్మాణానికి కృషి చేశాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాదరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల.నరేందర్ రెడ్డి , మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెరుగు మల్లేశం గౌడ్, దేవరకొండ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కొండా దృష్టికి శివనగర్ సమస్యలు-వినతి పత్రం సమర్పణ

### కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్

వరంగల్ లీగల్:16 ఆగస్ట్ మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ తూర్పు శాసనసభ్యులు, మంత్రి కొండా సురేఖ ను మంత్రి స్వగృహం లోశనివారం కలిసి 34 డివిజన్ శివనగర్ లో నెలకొన్న సమస్యలను మంత్రి దృష్టికి తెస్తూ వినతి పత్రం సమర్పించినట్టు వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ శనివారం తెలిపారు.ఈ క్రమంలో మంత్రి అధికారులతో శివనగర్ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చూడాలని ఆదేశించారన్నారు.ఈ సందర్బంగా డబల్ బెడ్ రూమ్ ఇళ్లను, నిరుపేద కాంగ్రెస్ కార్యకర్తలకు కేటాయించాలని కోరినట్టు శామంతుల శ్రీనివాస్ తెలిపారు.ఈ క్రమంలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా మంత్రివర్యులకు మధుర శ్రీకృష్ణుని ప్రతిమను బహుకరించినట్లు శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమం లో డివిజన్ మహిళ నాయకులు రావుల విజయ రాంచందర్, కొర్రపాటి రాధిక, నాయకులు పట్టూరి సుధాకర్, ముత్తినేని మధువర్మ,



తిరునగిరి వెంకన్న, శామంతుల శ్రీధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# భద్రకాళి కి బస్సు సౌకర్యం

హనుమకొండ, ఆగస్టు 16, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , మంత్రి కొండా సరేఖ ఆదేశాల మేరకు శ్రీ భద్రకాళీ అమ్మవారి దర్శనమునకు విచ్చేయు భక్తుల సౌకర్యార్థం వరంగల్ రైల్వే స్టేషన్ నుండి వయా భద్రకాళీ దేవ స్థానం మీదుగా కాజీపేట రైల్వే స్టేషన్ వరకు టి.ఎస్.ఆర్.టి.సి బస్సు నడుపుటకు నిర్ణయించింది. శనివారం కొత్త బస్సును లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తిని శ్రీనివాసరావు, కార్పోరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, దేవాలయ చైర్మన్ డాక్టర్ బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, గాండ్ల స్రవంతి, మోతుకూరి మయూరిరామేశ్వర్రావు,ఓరుగంటి పూర్ణచందర్, బింగి సతీష్, కార్యనిర్వహణాధికారి రామల సునీత, ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు, దేవాలయ అర్చకులు మరియు సిబ్బంది, ఆర్.టి.సి హనుమకొండ డిపో మేనేజరు ధరమ్ సింగ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయండి

### సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బోల్లం అశోక్

తొర్రూర్ ఆగస్టు16 మేజర్ న్యూస్ (సూర్య): ఈనెల 22,23 తేదీలలో తొర్రూరు మండల కేంద్రంలో తిరుమల ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఎం పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. శనివారం సిపిఎం పార్టీ మండల కార్యాలయంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మార్క సాంబయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బోల్లం అశోక్ మాట్లాడుతూ, తొర్రూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా స్థాయి శాఖ కార్యదర్శిల శిక్షణ తరగతులను జిల్లాలో అన్ని మండలాలలో ఉన్నటువంటి జిల్లా నాయకత్వం, శాఖ కార్యదర్శిలు అందరూ హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. బిజెపి ప్రభుత్వం మతం, మత విశ్వాసాల పేరుతో పరిపాలన కొనసాగిస్తుందని వారు అన్నారు. దేశంలో ఇప్పటికే అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతుందని, బీహార్ లో 65 లక్షల ఓట్లను అక్రమంగా ఎలాంటి ఆధారాలు లేకుండా కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఉపయోగించుకొని ఓట్లను తీసివేసి ప్రజల హక్కులను, ప్రజాస్వామ్య విలువలను అవహేళన చేస్తున్నారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం అసెంబ్లీ లోఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపిస్తే కేంద్ర ప్రభుత్వం మాత్రం బీసీ రిజర్వేషన్లను అమలు చేయడానికి సిద్ధంగా లేకపోవడం చాలా విడ్డూరమని వారు అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒక న్యాయం, మిగతా రాష్ట్రాలలో మరో న్యాయమా అని వారు ప్రశ్నించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికే బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం జరిగిందని. బీసీ రిజర్వేషన్లు ముస్లిం లు కూడా ఉన్నారు కాబట్టి




మేము ఒప్పుకోవడం లేదు అని అనడం ఎంతవరకు సమంజసం ఆయన ప్రశ్నించారు. బిజెపి పార్టీ మత విశ్వాసాలను, మూఢవిశ్వాసాలను తిప్పికొట్టాలంటే నాయకులకు తరఫీదు అవసరమని ఇలాంటి రాజకీయ శిక్షణ తరగతులు నాయకత్వాన్ని చైతన్య పరిచుటకు ఉపయోగించుకోవాలి వారు అన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్ లో జరిగే జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎం డి యాకుబ్, మండల నాయకులు డొనక దర్గయ్య, జమ్ముల శ్రీను, నాగన్న, సోమిరెడ్డి, తాళ్ల వెంకటేశ్వర్లు, సాయిమల్లు, ఉమగాని యాకయ్య, ధరావత్ యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబానికి ఆసరాగా జాతీయ కుటుంబ ప్రయోజన పథకం

### పథకం అమలులో జిల్లా రెండవ స్థానం

### ప్రజలకు విస్తృత అవగాహన అవసరం

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఆగస్టు 16 ,మేజర్ న్యూస్ సూర్య: కుటుంబానికి ఆసరాగా నిలిచే వ్యక్తి అకస్మాత్తుగా కన్నుమూస్తే.. ఆ కుటుంబం ఆర్థికంగా కుప్పకూలిపోతుం దని.... ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో అండగా నిలిచేం దుకు 'జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ' ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ పథకం ద్వారా పేదరికపు గీతకు దిగువనఉన్న కుటుంబాల్లో.. కుటుంబ పెద్ద మరణించినప్పుడు.. ఒకేసారి రూ.20,000 ఆర్థిక సహాయాన్ని అందుతుందని తెలిపారు. అర్హతలు... మరణించిన కుటుంబ పెద్ద 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని తెలిపారు.అట్టి కుటుంబం దారిద్ర్య రేఖ దిగువన ఉండాలని పేర్కొన్నారు. సహజ మరణం లేదా ప్రమాదవశాత్తు సంభవించిన, మరణం ఏదైనా మరణించిన రెండేళ్లలోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆర్థిక సహాయం సాధారణంగా కుటుంబంలోని వితంతువుకు లేదా అవివాహిత కుమార్తెకు లేదా వృద్ధ తల్లి, తండ్రి లకు లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు జిల్లా లో ఈ పథకం అమలు కు క్షేత్ర స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెడుతున్నారని, ఎప్పటికప్పుడు వచ్చిన దరఖాస్తు లను ఆన్లైన్ లో అప్ లోడ్ చేయడం వల్ల ఇప్పటివరకు 954 మంది దరఖాస్తు లను అప్లోడ్ చేయగ.... 880 మంది ఈ పథకం ద్వారా 20,000/- లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ కావడం జరిగింది అని కలెక్టర్ తెలిపారు.జనగామ డివిజన్: 469 మంది లబ్దిదారులకు గాను మొత్తం 93 లక్షల 80 వేలు,ఘనపూర్( స్టే) డివిజన్ లో411 మంది లబ్దిదారులకు గాను మొత్తం 82 లక్షల 20 వేలు అని జిల్లా వ్యాప్తంగా మొత్తం లబ్ధిదారులు 880 మంది కాగా మొత్తం ఒక కోటి డ్బై ఆరు లక్షలు అన్నారు. ఆమోదం పొందిన తర్వాత సహాయం కోసం ప్రభుత్వం అధికారిక వెబ్సైట్లో సమాచారం నమోదు చేయడం జరుగుతుందన్నారు. నేషనల్ సోషల్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ ద్వారా ఈ పథకానికి కేంద్రం రాష్ట్రాలకు నిధులు అందిస్తోందన్నారు .ఒకేసారి రూ. 20,000 నగదు సహాయం అందించడానికి జాతీయ కుటుంబ ప్రయోజన పథకం రూపొందించారని, ఈ పథకాన్ని కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు .ఈ చెల్లింపు కుటుంబంలోని వితంతువు లేదా అవివాహిత కుమార్తెకు చెందుతుందని సహాయం చెల్లింపు లబ్ధిదారుడి బ్యాంక్ ఖాతాకు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ ద్వారా చేయబడు తుందన్నారు . గృహిణి (హోమ్ మేకర్)గా ఉన్న మహిళ కూడా మరణిస్తే ఈ పథకం ద్వారా సంబంధిత కుటుంబం సాయం పొందవచ్చన్నారు.

# గీతా పారిశ్రామిక సంఘం భూమి కబ్జా యత్నాలు



### కనిపర్తి గౌడ కులస్తుల ఆవేదన

### చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్

### స్థలాన్ని పరిశీలించిన కోర్టు కమిషనర్ విష్ణు

రేగొండ, ఆగస్టు 16, మేజర్ న్యూస్ (సూర్య):రేగొండ మండలం కనిపర్తి గ్రామంలోని గౌడ కులస్తులు గీతా పారిశ్రామిక సహకార సంఘం భూమిని కబ్జా చేసేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ, వారిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుమారు 200 కుటుంబాలు కలిసి దాదాపు 30 ఏళ్ల క్రితం 18 ఎకరాలు 30 గుంటల భూమిని సంఘం పేరుతో కొనుగోలు చేసి, తాటి చెట్లు పెంచుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్నామని సంఘం అధ్యక్షులు ముత్యాల తిరుపతి గౌడ్ తెలిపారు. అయితే కొంతకాలంగా కొందరు వ్యక్తులు ఈ భూమిపై అక్రమ హక్కులు సాధించేందుకు ప్రయత్నించడంతో, భూపాలపల్లి జిల్లా కోర్టులో కేసు వేశామని ఆయన వివరించారు. కోర్టు ఆదేశాల మేరకు ప్రత్యేక కమిషనర్గా అడ్వకేట్ విష్ణు శనివారం కనిపర్తి గ్రామానికి చేరుకుని స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు మాట్లాడుతూ.. తాళ్లు ఎక్కి కళ్లు అమ్ముకొని మేము కష్టపడి జీవనం సాగిస్తున్నాం. ఇప్పుడు మా భూమిని కాజేయాలని చూస్తున్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు శ్రీపతి స్వామి గౌడ్, భద్రయ్య, శ్రీహరి, రవి, రఘుపతి, అర్జున్, రమేష్, నారాయణ, స్వామి, భాస్కర్, శ్రీధర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### అధికారులతో కలిసి నర్సంపేట డివిజన్లో పలు గ్రామాల్లో లో లెవల్ కాజ్ వేలను పరిశీలించిన కలెక్టర్

నర్సంపేట, ఆగస్టు 16, మేజర్ న్యూస్ సూర్య: వచ్చే రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.శనివారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో కలసి నర్సంపేట డివిజన్లోని ఖానాపూర్ మండలంలోని అశోక్ నగర్ పాకాల చెరువు నుండి వచ్చే వరద నీటి లో లెవల్ కాజ్ వే ను, నల్లబెల్లి మండలంలోని లేంకాలపెల్లి గ్రామం వద్ద కాజ్ వే, నర్సంపేట నుండి చెన్నారావుపేట వెళ్లే రహదారిలో ముగ్దుంపుర వద్ద, నర్సంపేట లోని మాదన్నపేట వద్ద కాజ్ వేలను పరిశీలించారు. కాజ్ వే ల వద్ద ఏర్పాటుచేసిన బారికేడ్లను పరిశీలించి సమర్ధ





నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించి రెడ్ అలర్ట్ గా మారే సూచనలు ఉన్నాయని తెలిపిన నేపథ్యంలో అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చెరువులలో నీటిమట్టం ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో భారీ వర్షాలపై టామ్ టామ్ చేసి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. చెరువులలో,



లో లెవెల్ కాజ్వే లపై వరద నీరు ప్రవహిస్తున్నందున ప్రజలను వెళ్లడానికి అనుమతించవద్దని, చెరువులలో ప్రజలను, చేపలు పట్టే వారిని రైతులను, పశు కాపరులను సందర్శకులను అనుమతించవద్దని ఆదేశించారు. ఇప్పటికే అన్ని శాఖల అధికారులు సిబ్బంది అత్యంత ఆప్రమత్తంగా ఉన్నారని, విపత్కర పరిస్థితి ఎదురైతే ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు జిల్లాలో సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువల్ని దాటే ప్రయత్నం చేయకుండా హెచ్చరిక బోర్డులు, పోలీసుల నిఘా ఉంచుతూ ప్రజలకు తగు సూచనలు చెయ్యాలని తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి,ఆర్డిఓ ఉమారాణి డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు , జిల్లా పంచాయతీ అధికారి కల్పన, తాహసిల్దారులు, ఎంపీడీవోలు, పోలీసు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోరంచ వరద ఉధృతిని ముందుగా అంచనా వేయాలి

### ముంపు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### మోరంచ వరద ఉధృతిని పరిశీలించిన కలెక్టర్,ఐబి అధికారులు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు16 మేజర్ న్యూస్: మోరంచ వరద ఉధృతిని ముందుగా అంచనా వేయాలని ముంపు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం మోరంచపల్లి వాగు ఉదృతిని ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాగు ఉదృతి దృష్ట్యా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినపుడు తక్షణమే స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. ఎగువభాగం నుండి ఎంత వరద వచ్చే అవకాశం ఉందన్న వివరాలు ఐబి ఈఈ బసవ ప్రసాద్ గౌడ్ ను అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తగా ఉండాలని వరద పరిస్థితిని ముందుగా అంచనా వేసి ప్రజలను ముందస్తు అప్రమత్తం చేయాలని సూచించారు.వాతావరణ శాఖ సూచన మేరకుజిల్లాకు ఆదివారం వరకు రెడ్ అలెర్ట్ జారీ చేసిన నేపథ్యంలో



యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిబ్బంది కార్యస్థానాల్లో అందుబాటులో ఉండి రక్షణ చర్యలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.భారీ వర్షాలు దృష్ట్యా ప్రజల, పశువుల ప్రాణరక్షణలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముంపు ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర సేవలకు ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేసే విధంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్ కు కాల్ చేయాలని సూచించారు. 90306 32608 ద్వారా వచ్చిన ఫిర్యాదులకు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పశువులను మేతకు బయటికి పంపకుండా ఇంటి పట్టునే ఎత్తైన ప్రదేశంలో ఉంచాలని తెలిపారు. రహదారులపై నీళ్లు చేరిన ప్రాంతాల్లో ప్రజలు ప్రయాణాలు చేయకుండా పటిష్ట నియంత్రణ చేయాలని తెలిపారు. కొంతమంది. అత్యుత్సాహంతో ఎవరైనా దాటే ప్రయత్నం చేసే అవకాశం ఉన్నందున రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్ సిబ్బంది పటిష్ట పర్యవేక్షణలో బారికేడ్లు ఏర్పాటు చేసి రవాణా నియంత్రణకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ ప్రసాద్ గౌడ్, డిఈ వరుణ్, ఏఈ షర్ఫుద్దీన్



తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం

### స్వామివారికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకం

### పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 16 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి జిల్లా కేంద్రం మంజూరు నగర్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం, పవిత్రోత్సవ కార్యక్రమాలు శనివారం ఘనంగా నిర్వహించారు.టిటిడి వేద పండితులు శ్రీ భావనారాయణ చార్యుల బృందం ఆధ్వర్యంలో క్రతువులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి





పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు.వార్షికోత్సవ పూజా కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్త గండ్ర వెంకట రమణా రెడ్డి జ్యోతి దంపతులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించగా కెటిపిపి సీఇ శ్రీ ప్రకాష్ భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.





# నేడు ఘనంగా వడ్డేపల్లి బోనాలు

### మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ టౌన్, ఆగస్టు 16 మేజర్ న్యూస్ సూర్య: ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా వడ్డేపల్లి పోచమ్మ తల్లి బోనాల పండుగను ఆదివారం (నేడు) అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బి ఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. గ్రామ దేవతల చల్లని దీవెనలు ప్రజల ందరి పై ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని ఆనవాయితీగా బోనాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు . బోనాల పండుగ సందర్భంగా పలారాల బండి ఊరేగింపు సైతం ఉంటుందని తెలిపారు పోతురాజుల విన్యాసాలు డప్పు చప్పుల మధ్య పోచమ్మ వారికి బోనాలను సమర్పిస్తామని అన్నారు. కులాలకతీతంగా మతాలకతీతంగా పార్టీలకతీతంగా బోనాల పండుగలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు బోనాల పండుగ నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.



## అటల్ బీహార్ వాజ్పేయి వర్ధంతి వేడుకలు

### వాజ్పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎంపీ ఈటల

కమలాపూర్ ఆగస్టు 16 మేజర్ న్యూస్ సూర్య : మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి వర్ధంతి వేడుకలు ఎంపీ ఈటల నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధంతి వేడుకలలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ వాజ్పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్ పేయి సేవలను ఆయన గుర్తు చేశారు. భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులలో ఒకరని,పార్టీ పటిష్ఠం కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ప్రధానిగా దేశానికి ఎనలేని సేవ చేశారని, అలుపెరగని రాజకీయ నాయకుడిగా గుర్తింపు పొందిన అటల్ బిహారీ వాజ్పేయి కి 1994 లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు లభించిందని తెలిపారు. భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చాక ఆయన చేసిన సేవలకు గాను భారత ప్రభుత్వం 2015 లో భారతరత్న పురస్కారాన్ని ప్రదానం చేసిందని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీలో పని చేసే ప్రతి ఒక్క కార్యకర్త ఆయనను స్ఫూర్తిగా తీసుకుని పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి, హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, మాజీ ఎంపీటీసీ కొండం శ్రీనివాస్,మాజీ సర్పంచ్ సంపత్,సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, కనుకుంట్ల అరవింద్,మౌటం సంపత్,పిల్లి సతీష్,రాకేష్,రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



హనుమకొండ టౌన్, ఆగస్టు 16 మేజర్ న్యూస్ సూర్య,: శ్రీ కృష్ణ జన్మాష్టమి కార్యక్రమాన్ని శనివారం బాలసముద్రం లోని హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ సతీమణి రేవతి భాస్కర్, పిల్లలు కృష్ణవ్ భాస్కర్, కృషిక భాస్కర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చిన్నారులు ఉట్టికొట్టారు. కార్యక్రమం లో కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు ఖలీల్, నాయీమ్ జుబేర్, రామ్మూర్తి, చాగంటి రమేష్, ఫాజిల్, సర్దార్, యాకుబ్, దేవమ్మ, సారిక, పావని, రవి, మూటిక రాజు, విద్యార్థి నాయకులు భైరపాక ప్రశాంత్, పబ్బోజు శ్రీకాంత్ చారి, సందీప్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# రెండు రోజులు మరింత అప్రమత్తంగా ఉండాలి

**ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి**

**సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి**

**అధికారులు,సంబంధిత సిబ్బంది**

**ప్రజలకు అందుబాటులో ఉండాలి**

**వాతావరణ మార్పులు, వర్షాలు కురిసే**

**సమాచారం నిత్యం ప్రజలకు చేరవేయాలి**

**జిల్లా (ఇంచార్జ్) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**

**అధికారులు, సంబంధిత సిబ్బందితో**

**టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా ఇంచార్జ్ కలెక్టర్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 16,మేజర్ న్యూస్ (సూర్య):రానున్న రెండు రోజులు అధికారులు, ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులు,సంబంధిత సిబ్బం ది ప్రజలకు అందుబాటులో ఉండాలని, వాతావరణ మార్పులు, వర్షాలు కురిసే సమాచారం నిత్యం ప్రజలకు చేరవేయాలని,అధికారులు, సంబంధిత సిబ్బందితో శనివారం మధ్యాహ్నం కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ లో అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ప్రకారం రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, జిల్లాలో ఉన్న చెరువులు, కుంటలు, వాగులు, వంతెనలు, లో లెవెల్ బ్రిడ్జిలు, కాజువే వద్ద పరిస్థితిని ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు గమనిస్తూ ఉండాలని సూచించారు.జిల్లా యంత్రాంగం అన్ని విధాల సిద్ధంగా ఉందని ఎలాంటి పరిస్థితులు అయినా ఎదుర్కోని, ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండల కేంద్రంలోనే ఉండాలని ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనిస్తూ ఉండాలన్నారు. వాతావరణ సూచన ల మేరకు ఈరోజు నుండి ఆగస్టు 23 వరకు వాతావరణ మార్పులు ప్రకారం చాకచక్యంగా సిబ్బంది వ్యవహరించాలని ఆదేశించారు.విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన ఆదేశించారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తాహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఇరిగేషన్, ఆర్ అండ్ బి సంబంధిత అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# శ్వేతార్కలో గణపతి అర్ధ మండల దీక్షలు ప్రారంభం



వరంగల్ లీగల్. 16 ఆగస్టు: మేజర్ న్యూస్ (సూర్య)కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దివ్య క్షేత్రంలో గణపతి అర్ధమండల దీక్షలు శనివారం ప్రారంభించారు. ఇందులో భాగంగా పలువురు భక్తులు,గురు స్వాములు గణపతి దీక్ష ను స్వీకరించారు. బ్రహ్మశ్రీ అయినవోలు సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు ఆనంద్ కుమార్ దీక్ష స్వీకరణ పూజలు భక్తులకు నిర్వహించారు.ఈ క్రమంలో దీక్ష స్వీకరించిన స్వాములకు మాల నియమాలు, పూజా విధానాలు వివరించారు.భక్తులకు, దీక్ష స్వాములకు తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించారు.



# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పూర్వ విద్యార్థి చేయూత

గణపురం రూరల్ ఆగస్టు 16 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పూర్వ విద్యార్థి ఆర్థిక చేయూ తనందించారు. శనివారం పాఠశాల ప్రాంగణంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు దేసు సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 1964 –71 మధ్య గణపురం పాఠశాలలో విద్యను అభ్యసించిన నల్లు సూర్యప్రకాశ్ రెడ్డి( విశ్రాంత బ్యాంకు ఉద్యోగి) 202425 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ప్రథమ స్థానాన్ని పొందిన ఇద్దరు విద్యార్థిని విద్యార్థులకు





ఒక్కొక్కరికి రూ 12 వేల నగదును వారి తల్లిదండ్రులైన తల్లిదండ్రులు నల్లు నరసింహా రెడ్డి, యశోదాదేవి ల జ్ఞాపకార్థం బహుమతిగా అందజేశారు. నగదు బహుమతి అంజలి అనూక్ విద్యార్థులు పొందారు. ఈ సంప్రదాయాన్ని ప్రతి సంవత్సరం కొనసాగిస్తానని ఆయన ఆయనే సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ గణపురం సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ ఓరుగంటి కృష్ణ గౌడ్ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు











శాయంపేట, ఆగస్టు16, మేజర్ న్యూస్ సూర్య : పద్మశాలి యువసేన ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చౌరస్తాలో మరియు గాంధీ చౌక్ వద్ద పద్మశాలి యువసేన ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా చిన్నికృష్ణులు, గోపికల వేషధారణలో చిన్నారులు పలువురుని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా యువసేన కార్యకర్తలు ఉట్లను ఏర్పాటు చేసి డి జె సౌండ్ల తో, బాణా సంచా కాలుస్తూ ఉత్సాహంగా యువకులు పాల్గొని పిరమిడ్ ఆకారంలో ఒకరిపై ఒకరు పోటీపడి రంగులు చల్లుకొని ఉచ్ఛాహంగా ఉట్లను పగలగొట్టారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువసేన అధ్యక్షుడు వడ్డేపల్లి శ్రీనివాస్, మండల పద్మశాలి అధ్యక్షులు వంగరి సాంబయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు బాసని ప్రకాష్, యువజన నాయకుడు బాసని సాయి,నాయకులు భాసని మార్కండేయ, చిందం రవి, వలపదాసు చంద్రమౌళి, వనం దేవరాజు, కడారి చంద్రమౌళి, భాసని భాస్కర్, అఖిల్, తుమ్మ ప్రభాకర్, మామిడి రమేష్, పసునూటి తిరుపతి, కందగట్ల సంతోష్, మామిడి ప్రమోద్, సాయి, వల్పదాసు వెంకట రమణ, గొట్టిముక్కల రంజిత్, మార్త సుమన్, యువకులు పాల్గొన్నారు.











# వర్షానికి కొట్టుకుపోయిన వరి నాటు

### -మల్లూరు వాగు ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు లేక 20 ఎకరాలలో నష్టం

### -ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు

మంగపేట, ఆగస్టు 16, సూర్య (మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన బారీ వర్షానికి బాలన్నగూడెం శివారులో గల సుమారు 20 ఎకరాల వరి నారు నీటి ప్రవాహం కారణంగా కొట్టుకుపోయిందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాలన్న గూడెం శివారులోని కుమ్మరి వెంకన్న, సల్లూరి నర్సయ్య, సల్లూరు సమ్మయ్య, తిమ్మంపేట గ్రామానికి చెందిన పలువురు రైతుల వరి నాటు నీటి ప్రవాహం కారణంగా కొట్టుకు పోవడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మల్లూరు వాగు ప్రాజెక్ట్ కాలువ మరమ్మతులు లేక వరద ప్రవాహం పంట పొలాల్లోకి చేరడంతో ఈ పరిస్థితి నెలకొందని చెబుతున్నారు. ఈ విషయం పై ఎన్ని సార్లు సంబంధిత శాఖ అధికారులకు మోర పెట్టుకున్న పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ ఏటా ఇదే పరిస్థితి నెలకొంటుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి మల్లూరు వాగు ప్రాజెక్ట్ కాలువ మరమ్మతులు చేయాలని, అంతేకాకుండా పంట నష్టం వాటిల్లిన రైతులను గుర్తించి ప్రభుత్వం నష్ట



పరిహారం అందించాలని బాధిత రైతులు కోరుతున్నారు.

# వరంగల్ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటాం

## మంత్రి కొండా సురేఖ

హనుమకొండ టౌన్, ఆగస్టు 16, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటామని అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం మంత్రి కొండా సురేఖ హనుమకొండ రాంనగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి వినతులను విజ్ఞప్తులను స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా వింటూ అప్పటికప్పుడే సంబంధిత శాఖ అధికారులతో మంత్రి మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వరంగల్ ప్రజలు ఏ సమస్య ఉన్న ఎవరి వద్దకు వెళ్లి పైరవీలు చేయవలసిన అవసరం లేదని నిరభ్యంతరంగా తనను సంప్రదించవచ్చని తెలిపారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అన్నా. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేయడమే మా లక్ష్యం అని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు భారీవర్ష సూచన కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఏలాంటి ఆపద సమయంలోనైనా కొండా దంపతుల ఇంటి తలుపులు ఎల్లవేళలా తెరిచే ఉంటాయని, కొండా దంపతులు కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా



ఉంటారని, కార్యకర్తలను,నాయకులను కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకొని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారని తెలిపారు





# మద్యం సేవించి వాహనం నడిపి చిక్కుల్లో పడొద్దు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 16 మేజర్ న్యూస్ సూర్య: వాహనదారులు మద్యం సేవించి వాహనం నడిపి చిక్కుల్లో పడొద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వాహనదారులు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారని, అటువంటి ప్రమాదాల్లో వారు స్వయంగా ప్రాణాలు కోల్పోయే ఘటనలు కూడా సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కారణంగా అనేక కుటుంబాలు తీరని నష్టాన్ని చవి చూస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ తరపున డ్రంక్ అండ్ డ్రైవ్ నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. చర్యల్లో భాగంగా ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు నిరంతరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా తనిఖీలు కొనసాగుతున్నాయని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వాహనదారులకు ముందుగా కమిషనరేట్ కార్యాలయంలోని ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్లో కుటుంబ సభ్యుల సమక్షంలో పోలీసులకు చిక్కిన వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచి, వారి తప్పిదానికి తగిన శిక్షలు విధించబడు తున్నాయని కమిషనర్ తెలిపారు. ఆగస్టు 09వ తేదీ నుండి వారం రోజుల్లో జరిగిన తనిఖీల్లో మొత్తం 324 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయినట్లు తెలిపారు. ఇందులో 16 మంది వాహనదారులకు కోర్టు రెండు రోజుల చొప్పున జైలు శిక్ష విధించగా, మిగితా మొత్తం వాహనదారులు కోర్టు కు 3 లక్షల95 వేల 400 జరిమాన చెల్లించారని తెలిపారు. ఇందులో హన్మకొండ ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో 121 కేసులు నమోదు కాగా, నలుగురుకి జైలు శిక్ష పడగా 1 లక్ష 36 వేల 400రూపాయల జరిమానాను కోర్టు చెల్లించినట్లు




పేర్కొన్నారు.ఇదే రీతిలో కాజీపేట ట్రాఫిక్ స్టేషన్ పరిధిలో కేసుల106 కేసుల్లో ఐదుగురికి జైలు శిక్ష పడగా 1 లక్ష 69 వేల 300 జరిమాన, వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం 97 కేసుల్లో ఐదుగుకి జైలు శిక్ష పడగా, మిగితా కేసుల్లో 89,700 జరిమానా చెల్లించారని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మీ కుటుంబ సభ్యుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనం నడప వద్దన్నారు. మీ తప్పిదం వల్ల ఇతరుల ప్రాణాలు పోవచ్చు. కొందరు శాశ్వతంగాను, మరికొందరు జీవితాంతం మానసిక లేదా శారీరక వికారాలతో బాధపడే పరిస్థితి ఎదుర్కొంటారు. వాహనదారులు మీ గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకోవడమే వరంగల్ పోలీసుల ప్రధాన లక్ష్యం అని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.





# చిన్ని చిన్ని కృష్ణ......

మంగపేట, ఆగస్టు 16, సూర్య (మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు వాడ వాడల్లో ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే లేచి స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తమ తమ చిన్నారులను చిన్ని కృష్ణ, గోపిక వేశాధారణలో చూడ ముచ్చటగా అలంకరించగా, బుడి బుడి నడకలతో కృష్ణులు దర్శనమిచ్చారు. సాయంత్రం ఉట్టి కొట్టె కార్యక్రమం నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

## రోడ్డు మీద కూర్చొని భోజనం చేసిన ఎస్ ఐ రవి కుమార్



కొత్త గూడ ఆగస్టు 16 (మేజర్ న్యూస్ (సూర్య): కొత్త గూడ,గంగారం ఉమ్మడి మండలం లో శుక్ర వారం రాత్రి కురిషిన భారి వర్షానికి గంగారం మండల కేంద్ర సమీపన కొత్తగూడ వెళ్ళు రహదారి పై వర్షపు నీటితో పెద్దఎత్తున,గుంతలుపడడంతో సమాచారం అందుకొని ఆ గుంతలని లేకుండా సరిచేసి అనంతరం తమతో పనిలో సహాయం చేసిన మిత్రులతో కలిసి రోడ్డుమీద భోజనంచేస్తూ అలా తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్న ఎస్సై రవికుమార్.

## ట్రాఫిక్ కి అంతరాయం కలిగించవద్దు

### సిఐ మచ్చ శివకుమార్



హనుమకొండ టౌన్, ఆగస్టు 16 మేజర్ న్యూస్ సూర్య: ట్రాఫిక్ కు అంతరాయం కలిగించవద్దని సీఐ మచ్చ శివకుమార్ తెలిపారు. శనివారం హనుమకొండ బస్టాండ్ సర్కిల్లో ప్రధాన రహదారిపై ఉండే ప్రైవేట్ వెహికల్స్ ఓనర్స్, డ్రైవర్లను స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రద్దీ సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. తమ పరిసర ప్రాంతాలలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన వెంటనే హనుమకొండ పోలీస్ వారికి, డయల్ 100 కి తెలుపాలని కోరారు.

# వరంగల్ డీఈఓ జ్ఞానేశ్వర్ ను తొలగించాలి

### అవినీతి,దురుసు ప్రవర్తనకు మారు పేరు

### ఉపాధ్యాయ సంఘాల డిమాండ్

### మంత్రి కొండా సురేఖ,ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాగరాజు,దొంతి మాధవరెడ్డి,కడియం శ్రీహరి లకు వినతి పత్రం అందచేసిన పలు ఉపాధ్యా సంఘాలు




వరంగల్ ఆగస్ట్16 మేజర్ న్యూస్ (సూర్య): అవినీతి,దురుసు ప్రవర్తనకు మారుపేరైన వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి మామిడి జ్ఞానేశ్వర్ ను తొలగించాలని అటవీ,పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య,వర్ధన్నపేట శాసన సభ్యులు కె.ఆర్.నాగరాజు,నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి లకు వరంగల్ జిల్లాలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ డి.ఈ.ఓ మామిడి జ్ఞానేశ్వర్ అకడమిక్ మానిటరింగ్ అధికారి (ఎ.ఎం.ఒ) పై కులం పేరుతో దుర్భాషలాడడం, 'తమాషా చేస్తున్నావా?' అని బెదిరింపులకు గురి చేయడం హేయమైన చర్య అన్నారు. గతంలో కూడా 'రిజర్వేషన్లో ఉద్యోగం వచ్చింది కాబట్టి గ్రీన్ పెన్ను పట్టుకుంటే సరిపోతుందా?' అని ఎ.ఎం.ఒ సుజన్ తేజను అవమానపరిచేలా మాట్లాడడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. జిల్లా విద్యాశాఖను ముందుండి నడిపించాల్సిన స్థాయిలో ఉండి బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్న తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.



అంతే కాకుండా ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుల ఫైళ్ళను ఎ.జి. ఆఫీసుకు పంపకుండా తాత్సారం చేస్తూ వేధింపులకు గురి చేయడం, ఎయిడెడ్ ఉపాధ్యాయుల నుండి వసూళ్లకు పాల్పడడం, డి.ఈ.ఓ కార్యాలయ సిబ్బందితో దురుసుగా ప్రవర్తించడం, ముఖ్యంగా మహిళలను పరుష పదజాలంతో అవమానపరిచేలా మాట్లాడుతూ అవినీతి, దురుసు ప్రవర్తనతో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు. ఇలా ఉపాధ్యాయుల సర్వీస్ సమస్యల పట్ల నిర్లిప్త వైఖరి, ఉపాధ్యాయులను భయాందోళనలకు గురి చేసే విధంగా ప్రవర్తిస్తున్న తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు.ఇలా అవినీతికి పాల్పడుతూ, కుల నేపథ్యాన్ని కించపరిచే విధముగా, ఉపాధ్యాయులను అవమానపరిచేవిధంగా ప్రవర్తిస్తున్న డి.ఇ.ఒ జ్ఞానేశ్వర్ ను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లాలోని టి.జి.హెచ్.ఎం.ఎ, పి.ఆర్.టి.యు.టి.ఎస్, టి.ఎస్.యు.టి.ఎఫ్, టి.పి.టి.ఎఫ్, డి.టి.ఎఫ్, ఎస్.టి.యు, టి.పి.యు.ఎస్, పి.ఆర్.టి.యు.టి.జి, టి.యు.టి.ఎఫ్, ఎస్.సి.ఎస్.టి.యు.ఎస్, పి.ఆర్.టి.యు తెలంగాణ ఉపాధ్యా య సంఘాల నాయకులు ఎస్.రవీందర్, ఇ.రవీందర్ రెడ్డి, తాటికాయల కుమార్, యు.అశోక్, నర్సింగరావు, ఎం.మధులి మాయే, ఉప్పల సతీష్ , కె.శ్రీనివాస్ రెడ్డి, సి.హెచ్.కృష్ణమూర్తి, పరుశురాములు, సురేష్, సుధాకర్ రావు, సుజన్ తేజ, మహేందర్, సుజన్ ప్రసాదరావు, ఆర్.రమేష్, భోగేశ్వర్, మహేందర్, ఈశ్వర్, నాగరాజు, అబ్దుల్ గఫార్, ఎం.బాల కుమార్, నర్సింహులు, ఎస్.ఎ.రవూఫ్, కె.రమేష్, గుండు కరుణాకర్, రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా బుగులు వెంకటేశ్వర స్వామి వారకల్యాణం



స్టేషన్ ఘనపూర్,(చిల్పూర్) ఆగస్టు16,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం శ్రావణ మాసం స్వామి వారి వార కల్యాణం వేద మంత్రోచ్చరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించారు. కల్యాణ ఉత్సవంలో వివిధ గ్రామాల నుండి పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్త మండలి సభ్యులు గణగోని రమేష్,గోలి రాశేఖర్, ఆలయ ఈవో బి.లక్ష్మి ప్రసన్న సూపరిండెంట్ వెంకటయ్య, ముఖ్య అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు అన్నప్రసాద దాతలు హైదరాబాద్ కు చెందిన వంశీ బాలకృష్ణారెడ్డి, హనుమంత్ రెడ్డి దీప్తి,మల్లి కుదుర్ల వాస్తవ్యులు సుబ్రహ్మణ్య దీక్షిత శర్మ మౌక్తిక కామాక్షి, మండలం కుమారస్వామి కళ్యాణి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేద ప్రజలు ఆరోగ్యానికి సంజీవనీలాంటిది సీఎంఆర్ఎఫ్

### మాజీ ఉపముఖ్య మంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 16,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోనిచాగల్ గ్రామానికి చెందిన రంగు వంశీ అనునతని 4 నెలల కుమారుడు అనారోగ్య కారణాలతో బాధపడుతున్నాడు. అతనికి చికిత్స చేయించడానికి వంశీ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కుంటున్నాడు. ఈ విషయాన్ని మాజీ ఉపముఖ్యమంత్రి స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే 2లక్షల 50వేల రూపాయల విలువ గల ఎల్.ఓ.సీని బా ధిత కుటుంబ సభ్యులకు శనివారం అందజేశా రు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో బాధపడుతూచికిత్స చేయించుకోలేని నిరుపేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిది ఒక సంజీవనిలా పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందనిపేర్కొన్నారు.. ఆరోగ్య శ్రీలో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం బాధితులకు అందిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మాదిరెడ్డి రాఘవరెడ్డి,బాధిత కుటుంబ సభ్యుడు రంగు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు జిల్లాలో భారీ వర్షాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ములుగు డిఎస్పి ఎన్ రవీందర్

ములుగు, సూర్య ప్రతినిధి ఆగస్టు 16 (మేజర్ న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో, ములుగు సబ్-డివిజన్లోని లోతట్టు ప్రాంతాలు మరియు జంపన్న వాగు పరివాహక ప్రాంతాలలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ములుగు డిఎస్పి ఎన్ రవీందర్ జిల్లా ప్రజలను కోరారు. ప్రజలు వరద నీటి ప్రవాహంలో ఉన్న వంతెనలు, కల్వర్టులు, రహదారులపై నుంచి దాటరాదని, అలాగే శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండకూడదని, తడిగా ఉన్న విద్యుత్ కరెంట్ పోల్స్, ట్రాన్స్ఫార్మర్లు తాకరాదని, గ్రామాల్లో చేపల వేటకు ఎవ్వరూ వెళ్ళవద్దని సూచించారు. అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని, వరద ప్రవాహాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు ములుగు డిఎస్పి




ఎన్ రవీందర్ శనివారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంలో పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉంచబడిందని, ఎటువంటి విపత్కర పరిస్థితులు



ఎదురైనా వాటిని ఎదుర్కొనేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు. ముంపు ప్రాంతాల్లో తక్షణ సహాయ చర్యల కోసం జిల్లా విపత్తు ప్రతిస్పందన దళాలును ఏర్పాటు చేసాము. ఎటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు పోలీస్ సహాయం పొందేందుకు డయల్ 100 ను వినియోగించుకోవాలన కోరారు. ములుగు జిల్లాలో రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా ములుగు సబ్-డివిజన్లో పలు ప్రాంతాల్లో వాగులు పొంగిపొర్లి రహదారులపై వరద ప్రవాహం కొనసాగుతోంది. ములుగు పోలీస్ స్టేషన్ పరిధి బండారుపల్లి శివారులో రాళ్లవాగు పొంగి రహదారి మీదుగా వరద ప్రవహిస్తోంది. డైవర్షన్ రూట్: భూపాలపల్లి వైపు ప్రయాణం చేసే వారు జంగాలపల్లి మీదుగా వెళ్లాలి. వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి నేషనల్ హైవే నుండి లింగాపూర్ వెళ్లే రహదారిలో సుద్ధవాగు పొంగి రహదారి మీదుగా ప్రవహిస్తోంది. డైవర్షన్ రూట్: లింగాపూర్ వెళ్లేవారు వెంకటాపూర్ మీదుగా ప్రయాణించాలి. పస్రా పోలీస్ స్టేషన్ పరిధి పస్రా నుండి మేడారం వెళ్లే మార్గంలో ప్రాజెక్ట్ నగర్ దాటిన తరువాత బాంబులమోరి లేదా యాసంగి తోగు వద్ద రహదారి మీదుగా నీటి ప్రవాహం ఎక్కువగా ఉంది. డైవర్షన్ రూట్ మేడారం వెళ్లే వారు పస్రా - నార్లపూర్ మార్గం కాకుండా, పస్రా - తాడ్వాయి మార్గం ద్వారా ప్రయాణించాలి. తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్ నుండి ఎల్బాక మధ్యలో వాగు పొంగి బ్రిడ్జి మీదుగా ప్రవహిస్తోంది. డైవర్షన్ రూట్: ఎల్బాక, పడిగపూర్ వెళ్లేవారు మేడారం - కొంగలమడుగు మార్గం ద్వారా వెళ్లాలి. ఊరటం గ్రామం సమీపంలో తుమ్మవాగు పొంగి బ్రిడ్జి మీదుగా ప్రవహిస్తున్నందున రాకపోకలు తాత్కాలికంగా నిషేధించబడ్డాయి.






# బస్సు సౌకర్యం లేక అరిగోసా పడుతున్న మాదన్నపేట

**- గ్రామం దాటి వెళ్ళాలంటే నడకే దిక్కు**

**- మా గ్రామం మీదుగా బస్సు నడిపించాలని గ్రామస్తుల వేడుకోలు**

**- పరకాల డిఎం కి వినతి పత్రం ఇచ్చిన బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కత్తి రమేష్**

కమలాపూర్ ఆగస్టు 16 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని మాదన్నపేట ప్రజలు బస్సు సౌకర్యం లేక అరిగోస పడుతున్నారు. దూర ప్రయాణాలు చేయాలంటే బస్సు సౌకర్యం లేక హనుమకొండ వైపు వెళ్ళాలంటే గూనిపర్తి గ్రామం వరకు నడిచి వెళ్ళాలి. కరీంనగర్ లేదా పరకాల వైపు వెళ్ళాలంటే శనిగరం గ్రామం వరకు నడక ప్రయాణం చేయాల్సిందే. ఆరోగ్యం బాలేక కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటే మాదన్నపేట ప్రజలు నరకం చూడాల్సిందే. అలాంటి పరిస్థితులలో జీవనం సాగిస్తున్నారు ఆ గ్రామ ప్రజలు. ఆటో నిండాలంటే



గంటల తరబడి వేచి చూడాల్సిన దుస్థితి దాపురించింది. ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కత్తి రమేష్ గ్రామ ప్రజలు కోసం పరకాల డిపో అసిస్టెంట్ మేనేజర్ కి వినతి పత్రం అందజేశారు. పరకాల నుండి శనిగరం, మాదన్నపేట, గూనిపర్తి, అంబాల మీదుగా హనుమకొండ కు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రజలు ప్రయాణాలు చేయాలంటే దుఃఖ పడే పరిస్థితి ఉందని ప్రజల ఆవేదనను అర్థం చేసుకుని బస్సు సర్వీస్ ను వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తడక రమేష్,మోకిన రాజయ్య,మహిళ సంఘం సిఎ లు పల్లె రమదేవి, రజిత,వినోద,స్వరూప,తేజస్విని, ఓదే లక్ష్మి,మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ వుడ్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు




కాళేశ్వరం ఆగస్టు 16 మేజర్ న్యూ సూర్య: మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు చిన్నారులు కన్నయ్య రూపంలో గోపికల వేషధారణలో అలరించారు. చిన్నతనంలో కృష్ణుడు అల్లరి పిడుగు గా వెన్న దొంగగా ఉట్టి కొట్టే విధానం చిలిపి చేష్టలతో జీవిత పరమార్ధాన్ని తెలిపిన తీరును ప్రదర్శించారు. చిన్నారుల తల్లిదండ్రులు పిల్లల వేషధారణ చూసి మురిసిపోయారు. పాఠశాల యజమాన్యం కృష్ణాష్టమి విశిష్టతను విద్యార్థులకు సమాజానికి తెలియజేసే విధంగా చేసిన చొరవకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం నిలిపే సామాజిక ఉత్సవం అని మన దేశ సంస్కృతి సాంప్రదాయం ఆచార వ్యవహారాలు, పండుగల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉట్టి కట్టే కార్యక్రమం విజేత శ్రేయస్ అట్ల విద్యార్థికి 1016రూ నగదు బహుమతిని పాఠశాల యజమాన్యం అందజేశారు. కాళేశ్వరం గ్రామానికి చెందిన విద్యార్థిని మనకంటి దత్తక్షేత్రజ్ఞ గోపిక వేషధారణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట సుధాకర్, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇర్ప లక్ష్మిది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే

**ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్**

**పాలకుల నిర్లక్ష్యానికి ఇంకెంత మంది బలి కావాలి**

**చని పోయిన కుటుంబాన్ని పరామర్శించని ఎమ్మెల్యే**

**వేల కోట్ల రూపాయల గిరిజన**

**ఉప ప్రణాళిక నిధులు ఏమవుతున్నాయి**

**లక్ష్మి పురం గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించాలని**

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మహేష్**

**బ్రిడ్జి లేక పోవడం కారణంగానే ఆదివాసీ మహిళ మరణం**

**పది లక్షలు ఎక్స్ గ్రేసీయా చెల్లించాలని డిమాండ్**



వెంకటాపురంనూగూరు ఆగస్టు 16 సూర్య మెజర్ న్యూస్: ఇర్ప లక్ష్మిది ప్రభుత్వ హత్య అని ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులుకుంజ మహేష్ రాష్ట్ర ప్రభుత్వం పైన తీవ్ర స్థాయిలో ఆరోపించారు. లక్ష్మి పురం నుండి మొట్ల గూడెం, రాచపల్లి, వెంకటాపురం వెళ్లే దారిలో వాగు ఉందని అన్నారు. ఈ వాగుకు బ్రిడ్జి కట్టక పోవడం వల్ల వాగు దాటే క్రమంలో ఆదివాసీలు వరదలో కొట్టుకొని పోయి చనిపోతున్నట్లు తెలియజేసారు. శనివారం ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్ లక్ష్మి పురం గ్రామాన్ని సందర్శించారు. చనిపోయిన లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ ఆదివాసీలతో మాట్లాడినారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఇర్ప లక్ష్మి చనిపోయిందని అన్నారు. పాలకుల నిర్లక్ష్యానికి ఇంకా ఎంతమంది ఆదివాసీలు బలి కావాల్సి వస్తుందో అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు . విధి నిర్వహణ లోనే వాగు దాటు తూ ఉండగా లక్ష్మి చనిపోయినందున ఆమె కుటుంబానికి ప్రభుత్వం పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేసీయా చెల్లించాలని డిమాండ్ చేశారు. లక్ష్మి చనిపోయి నాలుగు రోజులు అయిన స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఐటీడీఏ పి ఓ కుటుంబాన్ని పరామర్శించి అండగా నిలవక పోవడం సిగ్గు చేటు అన్నారు. ఆదివాసీల చావులు వీధి కుక్కల చావుల కంటే హీనంగా ఉన్నాయని మండిపడ్డారు. ఆదివాసీలు వాగులు దాటుతూ చనిపోవడం ప్రజా పాలనా లక్ష్యమా.. అని ప్రశ్నించారు. వెంకటాపురం మండలానికి ఐదు కిలోమీటర్లు దూరం లో ఉన్న లక్ష్మి పురం ఆదివాసీ గూడెం ఏ రకంగాను అభివృద్ధి కి



నోచుకోలేదని ఆయన అన్నారు. లక్ష్మి పురం గ్రామానికి చెందిన ఇర్ప లక్ష్మి ఆశా వర్కర్ గా పని చేస్తోందని అన్నారు. బుధవారం ఆమె తన విధులు నిర్వర్తించు కోని ఇంటికి వస్తున్న క్రమంలో గ్రామానికి అనుకోని ఉన్న పాలెం వాగు దాటుతూ అదుపు తప్పి నీళ్లలో పడి పోయి చనిపోయినట్టు కుటుంబ సభ్యులు తెలుపు తున్నారని ఆయన అన్నారు. కొంతమంది అధికారులు లక్ష్మి మరణాన్ని వక్రీకరిస్తూ ఉన్నట్టు ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. లక్ష్మి పురం గ్రామం చుట్టూ వాగులు ఉన్నాయని అన్నారు. రోడ్డు మార్గం కూడా లేదని అన్నారు. వర్షాకాలం వస్తే బాహ్య ప్రపంచానికి దూరంగా ఉంటున్నామని ఆదివాసీలు తమ గోడు చెప్పు కుంటున్నారని అన్నారు. ఈ గ్రామం లో ప్రాథమిక పాఠశాల లేదన్నారు. ఆదివాసీ బిడ్డలను దశాబ్దాలుగా విద్యకు దూరం చేస్తూ ఉన్నారని ప్రభుత్వం పై మండిపడ్డారు. ఏటూరునాగారం ఐటీడీఏ అధికారులు ఆదివాసీల సమస్యలను గుర్తించడం లో అలసత్వం వహిస్తూ ఉన్నారని అన్నారు. ఆదివాసీ గూడెలకు విద్య, వైద్యం, త్రాగు నీరు సాగు నీరు వంటి మౌలిక వసతులు కల్పించడం లో గిరిజనాభివృద్ధి సంస్థ విఫలం అవుతోంది విమర్శ చేశారు. కోట్ల రూపాయల జీతాలు ప్రతి నెల చెల్లిస్తూ .. ప్రాజెక్ట్ అధికారిగా ఐఏఎస్ లను పెట్టినా ప్రయోజనం శూన్యం అన్నారు. రాష్ట్రం లో ఇప్పటి వరకు గిరిజనాభివృద్ధి శాఖా మంత్రిని కేటాయించక పోవడం సిగ్గు చేటన్నారు. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 12 వేల కోట్ల రూపాయలు గిరిజన సబ్ ప్లాన్ నిధులు కేటాయించి నట్టు ఆయన పేర్కొన్నారు. కేటాయింపులు తప్ప ఖర్చు పెట్టేది శూన్యం అన్నారు. స్వతంత్రం వచ్చి 79 ఏళ్ళు గడుస్తున్న ఆదివాసీ గూడెల్లో అభివృద్ధి జాడ దొరకడం అసాధ్యం అన్నారు. ప్రభుత్వానికి ఆదివాసీల పట్ల ఏ మాత్రం చిత్త లేదని విమర్శించారు. ఏళ్ల తరబడి లక్ష్మి పురం గ్రామ ఆదివాసీ బిడ్డలు విద్యకు దూరం అవ్వడానికి కారణం ప్రభుత్వం ఐటీడీ ఏ అధికారులే కారణం అన్నారు. ప్రజా పాలన.. బంగారు తెలంగాణ.. అభివృద్ధి చెందు తోంది ఇండియా.. అని పాలకులు ఇచ్చే నినాదా లు ఈ దేశ ములవాసులు అయిన ఆదివాసీలకు వర్తించవు అని పేర్కొన్నారు. కార్యక్రమం లో కంతి శంకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆకట్టుకున్న చిన్ని కృష్ణులు



గీసుగొండ ఆగస్ట్ 16 మేజర్ న్యూస్ (సూర్య)కృష్ణాష్టమి వేడుకలను మండల ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మండల పరిధిలోని గ్రామాలలో శనివారం శ్రీకృష్ణ మందిరాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు.పలు గ్రామాలలో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు వేసిన శ్రీకృష్ణుల వేషధారణలు ఆకట్టుకున్నాయి.

# అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

స్టేషన్ ఘనపూర్,ఆగస్టు16,మేజర్ న్యూస్(సూర్య): ఎబివి ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటనమస్) జనగామ అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్టేషన్ ఘనపూర్ లో ఉన్నత విద్యాశాఖ ఆదేశానుసారం 2025 -26 విద్యా సంవత్సరానికి కామర్స్ విభాగంలో అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ రాహత్ ఖానం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత పీజీ కోర్సులలో 55 శాతం మార్కులతో పాసై ఉండాలని ఎస్సీ, ఎస్టీ లకు 50 శాతం సరిపోతుందన్నారు.పీహెచ్.డి ఎన్ ఈ టి అలాగేఎస్ ఈటి,(నెట్,సెట్) ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. జనగామలోనిఎబివి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒకటి స్టేషన్ ఘనపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒకటి చొప్పున ఖాళీగా ఉన్నాయని వివరించారు. ఆసక్తి గల అభ్యర్థులు పై పోస్టుకు ఆగష్టు 19వ తేదీ సాయంత్రం 4 గం.ల వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆగష్టు 20 తేదీ నాడు ఉ. 11:00గం.లకు జనగామలోని ఎబివి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూ నిర్వహించబడుతుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

# గోవిందా...గోవిందా



## వెంకటాపురం మండలంలో ఘనంగా శ్రీకృష్ణజన్మాష్టమి

### ఆలయాల్లో ప్రత్యేక పూజలు

### ఉత్సాహంగా ఉట్లు కొట్టిన యువత

### ఆకట్టుకున్న చిన్నారుల కృష్ణుడు, గోపికల వేషధారణ

వెంకటాపురంనూగూరు ఆగస్టు 16 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలవ్యాప్తంగా శనివారంశ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారుల కృష్ణుడు, గోపికల వేషధారణలు ఆక ట్టుకున్నాయి. సాయంత్రం పల్లెపల్లెనా.. గొల్లగూడెం గ్రామంలోవీధివీధిన ఉట్లు కొట్టే కార్యక్రమంలో ప్రజలు ఉత్సాహంగా పాలు పంచుకున్నారు. ఆయా గ్రామాల్లో శ్రీకృష్ణుడి విగ్రహాలను ఊరేగించారు. భక్తులు భారీగా తరలివచ్చి స్వామి వారి నామస్మరణలో తన్మయత్వం చెందారు.









## కొండపాక మహేష్ కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ



### 20,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేత

### మహేష్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది చరణ్ పటేల్

కమలాపూర్ ఆగస్టు 16 మేజర్ న్యూస్ సూర్య : ఇటీవల గూడూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండపాక మనీష్ సోదరుడు కొండపాక మహేష్ గుండెపోటు తో మృతిచెందారు. శనివారం మహేష్ కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చరణ్ పటేల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి పిల్లల భవిష్యత్ కోసం 20 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు బియ్యం అందజేశారు. మహేష్ కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గూడూరు గ్రామ శాఖ అధ్యక్షులు పాక రాజు,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ కాంగ్రెస్ నాయకులు పాక అనిల్, ఎర్రగొల్ల అనిల్,బొల్ల సాగర్,పాక రాజు,కొండపాక రాజు,సన్నపు నందం,గాజుల రమేష్,జన్నారపు రాజు, మాట్ల రాజేష్, శనిగరపు దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పలు వురి పరామర్శ



చిట్యాల, ఆగస్టు 16 మేజర్ న్యూస్: అనారోగ్యంతో మృతి చెందిన మృతుని కుటుంబ సభ్యులను శనివారం పలు రాజకీయ పార్టీ నేతలు పరామర్శిం చారు. మండల కేంద్రానికి చెందిన బుర్ర రాజయ్య శనివారం తెల్లవారు జామున అనారోగ్యంతో మృతి చెందాడు. మృతి చెందిన రాజయ్య పార్థివదేహానికి బిజెపి రాష్ట్ర నాయకులు నాగపురి రాజమౌళి గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్, మాజీ జడ్పిటిసి గొర్రె సాగర్ నాయకులు పూలమాలతో నివాళి అర్పించి మృతుని కుమారులు బుర్ర చక్రపాణి, దేవేందర్ లను పరామర్శించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్, బిఆర్ఎస్ యూత్ మండల ప్రెసిడెంట్ తౌటం నవీన్, నాయకులు మురహరి తిరుపతి, ఏరుకొండ రాజేందర్, చిలుమల రమణచారి, పెరుమాండ్ల రవీందర్, గుండు నగేష్, బైరం భద్రయ్య, గొపగాని కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ఉత్తేజాన్ని నింపిన కృష్ణాష్టమి వేడుకలు

**దేవరుప్పుల ఆగస్టు 16 మేజర్ న్యూస్ (సూర్య):**





దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుని, గోపికల వేషధారణలు ధరించి ఊయలలు ఊగుతూ, ఉట్టి కొడుతూ, నృత్యాలు చేస్తూ అలరించారు. విద్యార్థుల ఆటపాటలు వారు చేసిన అల్లరి అందరిని ఆకర్షించాయి. ఈ సందర్భంగా చిన్నారుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రతీ పండగకు సబందించి వాటి ప్రాముఖ్యత పిల్లలకు తెలిసేలా ఇలా కల్చరల్ ప్రోగ్రామ్ లు నిర్వహించడం సంతోషంగా ఉందని ఇలాంటి కార్యక్రమాల వలన పిల్లలకు మన సంస్కృతి సంప్రదాయాలు కూడా తెలుస్తాయని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఇప్పుడున్న పిల్లలకు మన పండగల గురించి వాటి ప్రాముఖ్యత తెలియజేయాలని విద్యతో పాటు ఆటలు, పాటలు అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి చైతన్య సునీత శ్రావణి విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గానుగుపహాడ్ చిటకోడూర్ బ్రిడ్జిలు నిర్మించాలి

## - జేరిపోతుల పరశురామ్

**జనగామ జిల్లా.సూర్య ప్రతినిధి ఆగస్టు16):-**



జనగామ కలెక్టర్ కార్యాలయం ఎదురుగా గానుగుపహాడ్ చిటకోడూర్ బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ ఆధ్వర్యం లో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 18వ రోజుకు చేరుకున్న సందర్భంగా కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జేరిపోతుల పరశురాం మాట్లాడుతూ గానుగుపహాడ్ చిటకోడూర్ బ్రిడ్జి ల వద్ద ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు అని ప్రజల ప్రాణాలు పోతేనే పట్టించుకుంటాయ అని అన్నారు.కలెక్టర్ వెంటనే చొరవ తీసుకుని పనులు ప్రారంభం అయ్యే లాగ చూడాలి అని అన్నారు లేని యెడల జనగామ కలెక్టరేట్ మరియు తెలంగాణ సెక్రటేరియట్ ముట్టడి చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాము అని అన్నారు.ఈ రోజు దీక్ష లో ఎల్లబోయిన శ్రీశైలం,రావుల రఘు గౌడ్,దడిగే సంపత్, కర్రె కమలాకర్,భిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# "అత్యంత వైభవోపేతంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు"

- విశ్వహిందూ పరిషత్ షష్ట్యాబ్ది స్థాపన దివస్
- అలరించిన వేషధారణలు, నృత్యాలు, కోలాటాలు..



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఆగస్టు16):-** విశ్వహిందూ పరిషత్ షష్ట్యాబ్ది స్థాపన దివస్ పురస్కరించుకొని జనగామ జిల్లా విభాగ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో అత్యంత వైభవోపేతంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి, మరియు స్థాపన దివస్ వేడుకలు నిర్వహించారు. చిన్నారులతో రాధా కృష్ణుల వేషధారణ పోటీలు నిర్వహించారు, ఎనబై మంది చిన్నారులు రాధకృష్ణుల వేషధారణలో. పలువురు చిన్నారులు భగవద్గీత శ్లోకాలు, పాటలు, కీర్తనలు, కథలతో అలరించారు.. శోభాయమానంగా పండగవాతావరణంలో చిన్నారులందరూ కలిసి నృత్యాలు చేసారు. ప్రదర్శనలో ఆకర్షణీయంగా నిలిచిన పలువురు విజేతలకు బహుమతులు ప్రదానం చేసారు. తొమ్మిది నెలల నుండి ఏడాది లోపు పిల్లలు సైతం బాలకృష్ణుడిగా బుడిబుడి అడుగులతో ముగ్ధులను చేసారు. చిన్నారులు, యువతీ యువకులు ఉట్టి కొట్టి ఆనందకేళిలో పాల్గొని తమని తాము శ్రీకృష్ణుడి తన్మయత్వంతో మైమరచిపోయారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు ప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ కృష్ణుడు జగద్గురువుగా మహత్తర గీతోపదేశం చేసి, మానవాళికి ధర్మసూత్రాలను బోధించారని, దుష్ట శిక్షణ శిష్ట రక్షణ, ధర్మసంస్థాపన కోసం అవతరించిన నారయణుడు మహాభారతాన్ని నడిపించాడని, కృష్ణుడి ఆరాధన మాత్రమే కాదు ఆయన చూపిన ధర్మమార్గంలో యువత నడవాలని, ధర్మ రక్షణ కోసం ముందు నిలవాలని అన్నారు. కృష్ణుడి జీవితమే ఆదర్శంగా పిల్లలు తప్పకుండా ప్రతీ రోజు భగవద్గీత పఠించాలని కోరారు. బాల్యం నుండి కృష్ణుడు చూపిన లీలలు, చేసిన రాక్షస సంహారాలు, కృష్ణ లీలలుగా నేటికి కీర్తింపబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపురారి పద్మ, పాశం శ్రీశైలం, కందాడి మల్లారెడ్డి, యెలసాని రాంబాబు, అభిషేక్ గౌడ్, చిలువేరు హర్షవర్ధన్, బొల్లు జాన్సి, ఇట్టబోయిన రాజు, సత్యం, కుందారపు బైరునాథ్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రమౌళి, సంజీవరెడ్డి, నాగరాజు, సాయిసుజీత్, రవి రెడ్డి మరియు భారీ సంఖ్యలో చిన్నారుల తల్లిదండ్రులు, దేవాలయ కమిటీ సభ్యులు, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దల్, మాతృమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



## - జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

**గూడూరు ఆగస్టు 16 మేజర్ న్యూస్( సూర్య):**

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు శనివారం జిల్లా (ఇన్చార్జి) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో,గూడూరు మండల కేంద్రంలోని పాకాల వాగు వరద పరిస్థితిని పరిశీలించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగు వరద పెరగడంతో ప్రజల సౌకర్యార్థం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గూడూరు -నెక్కొండ రహదారి మధ్యలో రాకపోకలను నిలిపివేయడం జరిగింది. పోలీస్ సిబ్బంది భారీ కేడ్లు వేసి అటువైపుగా ఎవరిని వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు కార్యస్థానంలోనే ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుని సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. జిల్లాలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని ఎలాంటి విపత్తులను ఆయన ఎదుర్కోవడానికి వారి సేవలు వినియోగించుకోవాలన్నారు. వరద ప్రభావం ఉన్న ప్రాంతాలను గుర్తించి కావలసిన జాగ్రత్తలు స్థానిక యంత్రాంగం తీసుకోవాలని లైఫ్ జాకెట్లు ఇతర సదుపాయాలన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు, కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చిన ఫిర్యాదులకు సంబంధించి వెంట వెంటనే స్పందించి సంబంధిత సిబ్బందికి సమాచారం అందజేసి పరిష్కారం చేయాలన్నారు, వాతావరణ శాఖ సూచనల ప్రకారం జిల్లాలో రెడ్ అలర్ట్ ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయన వెంట స్థానిక తహసిల్దార్ ఎన్.నాగభవాని, ఎంపీడీవో సత్యనారాయణ, ఇరిగేషన్ డి ఈ, రెవెన్యూ పోలీస్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# మండల రైతులకు యూరియా కష్టాలు

## - గ్రోమోర్ షాపు తెరవక ముందే క్యూలైన్లో రైతుల చెప్పులు



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 16.** బయ్యారం మండలంలో వర్షాల ఆధారంగా పోడు సాగు భూములలో ఏజెన్సీ రైతులు సుమారుగా 10 నుంచి 15 వేల ఎకరాలు మొక్కజొన్న పంటను సాగు చేస్తున్నారు.దీనికి రైతులు పంటకు యూరియా కోసం మండల కేంద్రంలోని గ్రోమోర్ ఎరువుల షాపు నందు షాపు తెరవకముందే ఉదయం నుండి రైతులు తమ చెప్పులను క్యూ లైన్ లో ఉంచి యూరియా కోసం రైతులు పెద్ద సంఖ్యలో పడిగాపులు కాస్తున్నారు. దీనిపై ఏవో రాంజీ వివరణ కోరగా కొంతమంది రైతులు,దళారి వ్యాపారులు తమకు కావలసిన యూరియా కంటే ఎక్కువ మొత్తంలో యూరియాను నిలువ చేస్తున్నారని,అలా నిల్వ చేసిన యూరియా దళారులు ఎక్కువ రేట్లకు అమ్ముతుండటం వలన యూరియా కృత్రిమ కొరత ఏర్పడుతుందని,యూరియా దొరకదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,యూరియా కావలసినప్పుడు తీసుకుంటే ఏ ఇబ్బంది ఉండదని తెలిపారు.ఈ సందర్భంగా రైతులు నానో యూరియాను యూరియాకు ప్రత్యామ్నాయంగా వాడకంపై దృష్టి సారించాలన్నారు.

# పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి ఆగస్ట్ 16 మేజర్ న్యూస్ (సూర్య)**

పాలకుర్తి మండలం బమ్మెర గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిట్టబోయిన శ్రీనివాస్ తల్లి సోమక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి ఇంటికి వెళ్లి ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిదంగా పాలకుర్తి మండలం శాతపురం దుబ్బ తండా కి చెందిన యూత్ అధ్యక్షుడు నరేష్ తండ్రి హసావత్ శక్రు నాయక్ అనారోగ్యంతో ఇటీవలే మరణించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించిచారు.ఆయన వెంట బి.ఆర్.యస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ మార్కెట్ చైర్మన్ ముస్కు రాంబాబు,మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్,మండల నాయకులు ఒంటెల శ్రీనివాస్ రెడ్డి,బత్తిని గోపాల్,కొల నారాయణ, కీర్తి రాజ్ కమల్ బానోత్ మహేందర్ నాయక్, జంపాల రాజు, జిట్టబోయిన కొమురెల్లి,రవి మండల,గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,యూత్ సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు..



## అంగన్వాడీ కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలు

**దేవరుప్పుల ఆగస్టు 16 మేజర్ న్యూస్ (సూర్య):**



దేవరుప్పుల మండలంలోని ధర్మపురం తండాలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, రాధ, గోపిక వేషధారణలతో అందరిని అలరించారు. అనంతరం అంగన్వాడి టీచర్ గండిపల్లి రామతార మాట్లాడుతూ చిన్నారుల్లో చిన్నతనం నుంచే పండుగలు, సంస్కృతి, సంప్రదాయాల పట్ల మక్కువ పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రం సహాయకురాలు చిన్నారుల తల్లులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## తోటి స్నేహితుడి కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం...

**పాలకుర్తి ఆగస్ట్ 16 మేజర్ న్యూస్ (సూర్య)**



పాలకుర్తిలోని ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన పదవ తరగతి 1993–94 బ్యాచ్ కి చెందిన క చిట్యాల సంపత్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా...ఆ బ్యాచ్ కి చెందిన స్నేహితులందరూ కలిసి రూ 40వేల ఆర్థిక సహాయం శనివారం రోజున అతని కుమారుడు చిట్యాల వికాస్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు డివిఆర్ శర్మ, వెంకటేశ్వరరావు, నాగరాజు, శ్రీను, లక్ష్మణ్, సొమ్మల్లు, పరమేశ్వర్, ప్రవీణ్, సోమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు జడ్పీ యస్ యస్ విద్యార్థులు

**పాలకుర్తి ఆగస్ట్ 16 మేజర్ న్యూస్ (సూర్య)**





రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడా పోటీలకు జడ్పీహెచ్ఎస్ గూడూరు, చెన్నూర్ విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ చిట్యాల యాదగిరి,అశోక్ లు తెలిపారు .ఈ యొక్క క్రీడా పోటీలు రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఈనెల 18, 19 తేదీలలో జరుగుతాయని తెలిపారు.ఈ పోటీలలో భూక్యా రాకేష్, కీర్తి శ్రీకల,మోలుగురి అఖిల, చిలివేరు రేవతి, అర్కల సాత్విక్,ఎంపిక అయ్యారని వారు తెలిపారు. ఈ యొక్క క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ శైలజ,పూస్కూరి రమేష్ ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

## బాల్య మిత్రుడు మేడిపల్లి రాజేష్ మృతికి సహాయం

**ఆత్మకూరు ఆగస్టు 16, మేజర్ న్యూస్ (సూర్య):** ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 1996- 1997 పదవ తరగతి బ్యాచ్ మిత్రుడు మేడిపల్లి రాజేష్ మృతి చెందగా విషయం తెలుసుకున్న తోటి మిత్రులు రాజేష్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, మృతుడి దహన సంస్కారాల నుండి దశదిన కర్మ వరకు ఖర్చు మొత్తం మిత్రులు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడు మేడిపల్లి రాజేష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండదండగా ఉంటామని, తమ తోటి మిత్రులకు ఏ ఆపద వచ్చినా మేము వెంట ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మిత్రులు వంగాల భగవాన్ రెడ్డి, బూర బాలకృష్ణ, తోట దేవేందర్, లక్కర్స్ కుమారస్వామి, నంద్యాల రాజమౌళి, దండ బోయిన రమేష్, కందికొండ మల్లికార్జున్, నమతబాజీ సతీష్, బలబద్ర జితేందర్, ఓరుగంటి కరుణాకర్ రెడ్డి,తాళ్ల మహేందర్ తోటి మిత్రులు పాల్గొన్నారు.





## వరద ప్రభావిత ప్రాంతాల్లో అదనపు కలెక్టర్ పర్యటన





**కొత్తగూడ, ఆగస్టు 16 (మేజర్ న్యూస్ (సూర్య)** బంగాళఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో మహబూబాబాద్ జిల్లాల్లో వరుణుడు ప్రతాపం చూపిస్తున్నాడు. జిల్లాలోని కొత్తగూడ మండలం ఉన్నా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి.మరో రెండురోజులు వర్షాలున్నాయనే వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగంఅప్రమత్తమైంది.జిల్లా అదనపు కలెక్టర్( రెవెన్యూ) అనిల్ కుమార్ మండల కేంద్రంలో ఉన్న బుర్కపల్లి వాగు, గుంజేడు వాగు, రేన్య తండా వాగును స్థానిక తహసిల్దార్ కే రాజుతో కలిసి వాగుల వద్ద వరదఉధృతినిపరిశీలించారు,వరద ప్రవాహం ఉధృతిగా ఉన్నందున వాగుల్లోకి చేపల వేట, అలాగే ప్రమాదభరితంగా ఉన్న ప్రాంతాల్లో రాకపోకలను నిలుపుదల చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతానికి జిల్లా అధికారులు స్థానిక మండల స్థాయి అధికారులను అప్రమత్తం చేయడంతో ప్రాణ, ఆస్తి నష్టాలు జరుగ లేదు ఈ కార్యక్రమంలో కొత్తగూడ ఎమ్మార్వో రాజు తో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ పరమేష్, సీనియర్ అసిస్టెంట్ సాంబయ్య, పంచాయతి కార్యదర్శులు సుమన్ రెడ్డి,శివకాంత్ లు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవీ కాలం పొడిగింపు పట్ల హర్షం

### - సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 16.**



రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల పాలకవర్గం పదవీ కాలం పొడిగింపు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బయ్యారం సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి తెలిపారు.శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతు పీఏసీఎస్ పదవీ కాలం మరో ఆరు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.అందుకు కృషి చేసిన డిప్యూటీ సీఎకం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.రైతులకు మరి కొంత కాలం సేవ చేసే అవకాశం కల్పించారని పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

**పెద్దవంగర,ఆగస్టు 16, (సూర్య న్యూస్)**





మండలంలో కాన్వాయిగూడెం గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తండాల సమ్మయ్య భార్య మంజుల(40) రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఇటీవల ముత్యం మల్లయ్య (75) అనారోగ్యంతో మరణించారు. చెన్న నరసమ్మ వృద్ధాప్యంతో మృతి చెందగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ మరియు నాయకులు బాధిత కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటుందని భరోసానిచ్చారు. పరామర్శించిన వారిలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, సీనియర్ నాయకులు ఎండి ముక్తార్ పాషా,సంకేపల్లి రవీందర్ రెడ్డి, ముత్తినేని శ్రీనివాస్, తిరుమల్ రెడ్డి, బాలరాజు, యాకన్న , సోమేశ్, సొమ్మల్లు,అరవింద్, వెంకటేష్ ఉన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

**- పెద్దవంగర పెద్ద చెరువును పరిశీలించిన ఎమ్మార్వో, ఎంపీడీవో**

**పెద్దవంగర, ఆగస్టు 16, (సూర్య న్యూస్)**



వాతావరణ హెచ్చరికలతో భారీ వర్షాలు దృష్ట్యా పెద్దవంగర మండల కేంద్రంలో ఉన్న పెద్ద చెరువును శనివారం ఎమ్మార్వో మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్ కలిసి చెరువు కట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు అవసరమైతేనే తప్ప ఇళ్లలోంచి బయటకు రావద్దని, మత్స్యకారులు చెరువులలోకి చేపల వేటకు వెళ్ళొద్దని, గ్రామాల్లో ఉన్న అధికారులు చెరువు కట్టలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ లష్కర్ ఉన్నారు.

## గ్రామసిబ్బంది మృతదేహానికి నివాళులర్పించిన గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీఓ పద్మ



**నెల్లికుదురు ఆగస్టు 16 మేజర్ న్యూస్ (సూర్య)** మండల కేంద్రానికి చెందినహెచ్ బిక్షంనెల్లికుదురు గ్రామపంచాయతీ కార్యాలయంలో సిబ్బంది గా విధులు నిర్వహిస్తున్నాడు,ఇటీవల అనారోగ్యానికి గురైశనివారం మృతి చెందడంతోమండల ప్రత్యేక అధికారి పద్మ,పంచాయతీ కార్యదర్శి వేద రాజేష్ బిక్షం మృతదేహానికిపూలమాలలువేసి,నివాళులర్పించిప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి గ్రామపంచాయతీ తరఫునబిక్షం అంత్యక్రియలకు పదివేల రూపాయలఆర్థికసహాయాన్ని అందించారు.అనంతరం బిక్షం మృతదేహానికి నివాళులర్పించిన సిపిఎం కార్యదర్శి ఈసంపెల్లి సైదులునివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారితోపాటుగ్రామ పంచాయతీ సిబ్బంది సిఐటియు మండలఅధ్యక్షులుబొల్లం ఎల్లయ్య,మండల కార్యదర్శిబానోతువెంకన్న, ఉపాధ్యక్షులు సుభాన్,రామకోటి రెడ్డి,చాంద్ పాషా తదితరులు ఉన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి



**గార్ల అగష్టు 16 మేజర్ న్యూస్ ( సూర్య )** శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా మండల కేంద్రం లో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణతొ ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని భక్తులను అలరించారు.

## కాంగ్రెస్ నుండి బి ఆర్ యస్ లో చేరిక

**పాలకుర్తి ఆగస్ట్ 16 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండలం



మంచుప్పుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ వార్డు మెంబర్ కల్పగిరి సోమయ్య కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బి ఆర్ యస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, మాచర్ల ఎల్లయ్య, పాము శ్రీనివాస్, కొల నారాయణ,బానోత్ మహేందర్ నాయక్,బోలగాల శ్రీను మంచుప్పుల గ్రామ మాజీ ఉపసర్పంచ్ గునిగంటి వాసు,సీనియర్ నాయకులు,దాసరి ఉప్పలయ్య సీనియర్ నాయకులు పాల్గొన్నారు..

# శ్రీకృష్ణుని ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలి..

- యాదవ సంఘం మండల అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు
- అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**కేసముద్రం, ఆగస్టు 16:** శ్రీకృష్ణుని ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని యాదవ సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు అన్నారు. సంఘం మండల అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం కేసముద్రం స్టేషన్ లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా, కన్నుల పండువగా నిర్వహించారు. తొలుత యాదవ కులస్తులు కుటుంబ సమేతంగా స్థానిక శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయానికి చేరుకొని శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి పండ్లు, అటుకులు,బెల్లం కలిపిన వెన్న, పెరుగు ,మీగడ నైవేద్యంగా సమర్పించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంపై శ్రీకృష్ణ భగవానుడిని గ్రామంలో ఊరేగింపు నిర్వహించగా మహిళలు నీరాజనం, మంగళహారతులతో స్వాగతం పలికారు. దీంతోపాటు సాయంత్రం కూడలిలో అశేషంగా హాజరైన ప్రజల మధ్య ఉట్లు కొట్టుట,జారుడు స్తంభం కార్యక్రమాలు నిర్వహించగా చూపరులను అలరించాయి. ఈ సందర్భంగా యాదవ సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... శ్రీకృష్ణుడు ఒక గొప్ప అవతార పురుషుడు అని, భగవద్గీత ద్వారా జీవితానికి సంబంధించిన అనేక విషయాలు నేర్పి లోకంలో ఉండే ప్రతి ఒక్కరికి దారి చూపారని అన్నారు.ఈ కార్యక్రమం లో సారగొల్ల సంగె రాజ్ కుమార్, అల్లం నాగేశ్వర్ రావు,యాదవ సంఘం మండల ప్రధాన కార్యదర్శి నాగనబోయిన వెంకటేశ్వర్లు,నర్సింగం వెంకటేశ్వర్లు,అల్లం శ్రీకాంత్, అల్లం నిరంజన్, అల్లం చంద్రకాంత్,తోడేటి వెంకన్న, నాగనబోయిన కొమురయ్య,శ్రీనివాస్, అల్లం గణేష్, ఐరోండ్ల మధు, గణేష్, అరుణ్ కుమార్,ఒడియాల హరి ,బండి సంతోష్, తోడేటి నరేష్,వెలుగు కార్తీక్ నర్సింగం విష్ణువర్ధన్,బోడ నిఖిల్, నూకల వినయ్, హరి, కన్నెబోయిన వెంకన్న, శివకుమార్,ప్రణయ్ కుమార్ ,దూదిమెట్ల రోహిత్, నాలి లింగన్న, సిద్దు, ధనుష్, కొమ్ము రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ భద్రత పొలం బాటలో విద్యుత్ అధికారులు




**నర్సింహుల పేట అగస్టు 16:** సూర్యా మేజర్ న్యూస్. విద్యుత్ భద్రత పొలంబాట కార్యక్రమంలో విద్యుత్ అధికారులు. శనివారం మండలంలోని విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యుత్ భద్రత మరియు పొలం బాట కార్యక్రమం పెద్ద నాగారం గ్రామంలో నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా నాణ్యమైన విద్యుత్ అందించడానికి శనివారం ఓవర్ లోడ్ 15 కెవిఎ ట్రాన్స్ఫార్మర్ నుండి 25 కెవిఎ నూతన ట్రాన్స్ఫార్మర్ మొదలు పెట్టడం జరిగింది ఇందులో భాగంగా ఏ ఈ పాండు నాయక్ మాట్లాడుతూ గ్రామస్తులకు విద్యుత్ ప్రమాదాల గురించి మరియు భద్రతల గురించి వివరిస్తూ మీ యొక్క ఇంటి పరిసరాలలో బట్టలు ఆరవేయడానికి జిఐ వైరు వాడరాదు అలాగే పంట పొలాల వద్ద ప్రమాదకరంగా ఉన్న లైన్లు మరియు కరెంటు ప్రవహించే ఎటువంటి వైరు (లైన్) తెగిపడిన అలాగే ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఫీజులు పోయిన మీ విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరు మీరు నేరుగా వేసినచో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది కనుక ఎటువంటి అంతరాయం కలిగిన రైతులు మరమ్మత్తులు చేయకుండా మీ దగ్గరలోని విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరని, విద్యుత్ ప్రమాదాల నివారణ కొరకు సహకరించగలరని పెద్ద నాగారం విద్యుత్ వినియోగదారులను కోరారు ఇట్టి కార్యక్రమంలో ఏఈ పాండు, లైన్మెన్ లింగయ్య ఏ.ఎల్.ఎం అశోక్, ప్రశాంత్, రఫీ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఆగస్టు16):-** జనగామ జిల్లా కేంద్రంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. శ్రీ కృష్ణాష్టమి వేడుకల కమిటీ జనగామ జిల్లా ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ వేడుకలలో శ్రీ కృష్ణుడి రథోత్సవం జనగామ బస్టాండ్ చౌరస్తా నుండి నెహ్రూ పార్క్ వరకు సాగింది ఇందులో ఒగ్గు కళాకారుల నృత్యాలు, మహిళల కోలాటాలతో, బాణాసంచా ధ్వనులతో, అత్యంత భక్తి శ్రద్దలతో సాగింది. తర్వాత ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వేదంపండితుల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణుడికి పూజలు నిర్వహించారు, చిన్నారులు కృష్ణుడి, గోపికల వేషాధారనతో అలరించారు, కూచిపూడి నృత్యంతో ఆకట్టుకున్నారు, తర్వాత చిన్నారులచే ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో పులిహోర, స్వీట్స్ ఏర్పాటు చేయనైనదిఈ సందర్భంగా చిన్నారులకు బహుమతులు అందచేశారు, చివరగా ఈ వేడుకలలో పాల్గొని కార్యక్రమాన్ని విజవంతం చేయడంలో సహకరించిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ వారికి, పోలీస్ శాఖ వారికి, ప్రతి యాదవ సభ్యునికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియచేసారు ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు కమిటీ ముఖ్య నాయకులు కనుగంటి ముత్తయ్య యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు బనుక సిద్దిరాజ్ యాదవ్,మాజీ ఏఎంసీ చైర్మన్ బల్దే సిద్దిలింగం,వారాల రమేష్, తోటకూరి పాండు కృష్ణ, సాధం రాజయ్య,బక్క నాగరాజ్ , కాస భాస్కర్, మారబోయిన పాండు,సింగారి ప్రశాంత్, బోడ నరేందర్,సంపత్,చౌదరపల్లి శేఖర్, బిక్షపతి, మారబోయిన ప్రకాశ్,శ్రీనివాస్,యూ రవి , సాదం మధు, సతీష్,ప్రభాకర్,రాజు,రవి యాదవ్,లింగయ్య,రాజేష్,రమేష్ మరియు కుల సంఘాల నాయకులు, శ్రీకృష్ణుడు భక్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు,



## గన్ మెన్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి



**భీమదేవరపల్లి, ఆగస్టు 16(మేజర్ న్యూస్ సూర్య):** గన్ మెన్ ముష్కే రవి కుటుంబాన్ని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి జి. వివేక్ శనివారం పరామర్శించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో తన గన్ మెన్ ముష్కే రవి, ఏఆర్ సిఐ రజనీకాంత్ తల్లి లచ్చుమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా లచ్చమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు కాంగ్రెస్ నాయకులు కరుణాసాగర్ రావు, హేమంత్ రెడ్డి, మంగ రామచంద్రం, గజ్జల రమేష్, జక్కుల అనిల్, ఎదులాపురం తిరుపతి, మాడుగుల చింటూ తదితరులు పాల్గొన్నారు.

## వరద ఉధృతిని పరిశీలించిన ఆర్డీవో

**గార్ల అగష్టు 16 మేజర్ న్యూస్ ( సూర్య )**



రాష్ట్ర వ్యాప్తంగా గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షల నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం లోని పాకాల ఏటి ఉధృతి ని శనివారం ఆర్ డి ఓ కృష్ణవేణి పరిశీలించారు. వరద ఉద్రితిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు.తాసిల్దార్ శారద పంచాయతి కార్యదర్శి కిషన్ పోలీస్ సిబ్బందిని ఆర్ ఐ రెవిన్యూ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కాలుజారి బావిలో పడి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**పెద్దవంగర, ఆగస్టు 16 (సూర్య న్యూస్)**



కాలుజారి వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. శని వారం మండలంలోని పోచంపల్లి గ్రామంలో సుధాగాని కొండయ్య (48) ప్రమాదవశాత్తు బావిలో పడి మరణించాడు. సుదగాని కొండయ్య భార్య స్వరూప తెలిపిన వివరాల ప్రకారం శనివారం రోజున రోజు లాగానే వ్యవసాయ పనుల నిమిత్తం అందాల ఉదయం ఏడు గంటల సమయంలో పొలం దగ్గరకు వెళ్ళాడని, మా బంధువులు చనిపోవడంతో నేను కాన్వాయిగూడెం వెళ్లానని ఇంటిదగ్గర మా కూతురు ఉండగా ఎంతసేపటికి నా భర్త కొండయ్య రాకపోవడంతో అనుమానంతో ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ ఉందని, అనుమానంతో ఇతరులకు ఫోన్ చేసి వెతికించగా వ్యవసాయ బావిలో చనిపోయి ఉన్నాడని తెలిపారు. మోటార్ పెట్టబోయి కాలుజారి బావిలో పడి చనిపోయి ఉంటాడని, ఎవరు మీద అనుమానం లేదని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదులో తెలిపింది.శవ పంచనామ నిర్వహించి కుటుంబ సభ్యులకు పార్థివ దేహాన్ని అప్పగిస్తామని స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు.

## మద్యం మత్తులో నిర్లక్ష్యం!

### - అదుపుతప్పి గోడను ఢీకొన్న కారు

**భీమదేవరపల్లి, ఆగస్టు 16(మేజర్ న్యూస్ సూర్య):** మద్యం మత్తులో రోడ్డుపై వేగంగా దూసుకెళుతూ, అదే వేగంతో గాల్లోకి ఎగిరి.. రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ ప్రహరీ గోడను కారు ఢీ కొట్టింది. ఈ ఘటన భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో శనివారం సాయంత్రం జరిగింది. హనుమకొండ నుంచి సిద్దిపేట వైపు వెళ్తున్న కారు ముల్కనూర్ సబ్ స్టేషన్ సమీపంలోకి వచ్చేసరికి ఒక్కసారిగా అదుపుతప్పి గోడను ఢీ కొట్టింది. డ్రైవర్ మద్యం మత్తులో మితిమీరిన వేగంతో కారు నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెప్పారు. కారులో డ్రైవర్ తో సహా మరొక వ్యక్తి ఉన్నారు. ఒక్కసారిగా భారీ శబ్దం రావడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు పరారయ్యారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు.



# కొత్తగూడలో శ్రీ కృష్ణ భగవానుడు ప్రతిమ ఊరేగింపు



**కొత్త గూడ ఆగస్టు 16 (మేజర్ న్యూస్ (సూర్య)** కొత్తగూడ మండల కేంద్రంలో శనివారం రోజున త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక కొత్తగూడ మహబూబాబాద్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొత్త గూడ అంగడి సెంటర్ వద్ద వేదిక నిర్మించి శ్రీ కృష్ణ ప్రతిమ కొలువు తీర్చి పూజా కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుండి 6 గంటల వరకు ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉదయం పూజా కార్యక్రమాలు అనంతరం కృష్ణ కొలువు వేదిక శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం ఆర్టీసి బస్ స్టాండ్ కృష్ణ ప్రతిమ కొలువు వేదిక నుండి బయలు దేరి కొత్తగూడ చౌరస్తా నుండి కొత్తగూడ అంగడి రోడ్ మీదుగా JLYNC యాత్ క్లబ్ గల్లీ గాంధీనగర్ వరకు వెళ్లి తిరిగి అదే మార్గం లో కృష్ణ కొలువు కృష్ణ కొలువు వద్దకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పుర వీధులలో అంగరంగ వైభవంగా జరిగింది . భగవద్గీత శ్లోక ఉచ్చారణ లతో భక్తులు పరవశించి ఊరేగింపు లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కొత్తగూడ మహబూబాబాద్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు గట్టి వీరలక్ష్మీ, కృష్ణవేణి కృష్ణ, వీరస్వామి, సుధాకర్, రాజలింగం, రజిత, లలిత పాపక్క, హేమలత సుమలత లలిత సుష్మ నిరోష సంతోష శ్రీ సాయి వంశీకృష్ణ సంయుక్త శ్రీలత సారమ్మ సుజాత కాల యుక్తి ఈశ్వర్ హర్షవర్ధన్ ఆర్య వర్ధన్ రమేష్ జయసుధ లు పాల్గొన్నారు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పల్లకీ మోశారు.శ్రీకృష్ణ జన్మాష్టమి లోని అష్టమి తిథి యొక్క జన్మ రహస్యం "మోక్షం నుండి అనగా పూర్ణత్వం నుండి వచ్చి పుట్టినట్లు గుర్తుగా పౌర్ణమి నుండి చంద్రుడు తగ్గుతూ పోయిన అష్టమి రోజు అనగా కృష్ణ పక్షం లో గల 15 రోజుల్లో మధ్యలో నున్న అష్టమి రోజు శ్రీ కృష్ణుడు జన్మించడం జరిగింది.. శ్రీకృష్ణుడు చెప్పిన జ్ఞానం ను ఆచరించిన వాడు మోక్షం వైపు పోగలడు.. లేదంటే అజ్ఞాని గా ఉండి అమావాస్య చీకటి పోతాడు , అంటే జన్మలలోకి వెళతాడు అని అర్థం.అందుకే శ్రీ కృష్ణుడు పౌర్ణమి - అమావాస్య లకి మధ్యలో ఉన్న అష్టమి నే ఎంచుకుని జగద్గురువుగా పుట్టడం జరిగింది..". "(జ్ఞాన, అజ్ఞానం లకు వారధిగా శ్రీకృష్ణుడే ఉన్నాడు అని శ్రద్ధ తో జ్ఞానం నేర్చుకోవాలి)



## హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడు

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



### - ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్

**మహబూబాబాద్ ఆగష్టు 16 మేజర్ న్యూస్ (సూర్య)** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాన్య ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడని అతని జీవితం ధైర్యం, సాహసం, ప్రజాసేవకు నిదర్శనమని ప్రభుత్వం విఫ్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కురవి గేట్ సమీపం లో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వం విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ వరంగల్ ముద్దుబిడ్డ సర్వాయి పాపన్న ప్రజానాయకుడు,తెలంగాణ వీరుడని,17వ శతాబ్దానికి చెందిన సర్వాయి పాపన్న మొఘలుల అరాచకాలకు వ్యతిరేకంగా గళమెత్తి, ఒక బలమైన రాయల రాజ్యం స్థాపించాడని, ఇతను మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదుర్కొన్న మొదటి స్వతంత్ర భారతీయ నాయకుడిగా చరిత్రలో నిలిచారన్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ మొఘలుల నియమాలను ధిక్కరించి స్వతంత్ర పాలనకు నాంది పలికిన వాడని, ఆయన పేదవారికి, వెనుకబడిన తరగతులకు రక్షణ కలిగించడమే కాకుండా వారి అభివృద్ధికి కృషి చేశారన్నారు. ప్రజలలో ధైర్యం నూరిపోసి, ప్రజాస్వామ్య విలువలు నిలబెట్టేందుకు శ్రమించారన్నారు. అతని సేవలు తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి గర్వకారణమని, దొరలకు తలొగ్గని వీరుడు, ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తెలిపారు. పాపన్న కేవలం ఒక వ్యక్తి కాదు ఆయన విప్లవానికి ప్రతీక, దమనానికి వ్యతిరేకంగా గళమెత్తిన సింహస్వరమన్నారు.చిన్నచిన్న రైతులు, కూలీలు, గిరిజనులు, బలహీన వర్గాల కోసం తన ప్రాణాలను పణంగా పెట్టిన ధైర్యవంతుడని కొనియాడారు. అనంతరం ఎంపి బలరాం నాయక్ మాట్లాడుతూ రాజుల ఆడంబరానికి, దొరల దోపిడీకి వ్యతిరేకంగా ప్రజల కోసం స్వరాజ్యాన్ని సృష్టించాలని కలగన్న మొదటి నాయకులలో ఒకరన్నారు. అధికారం ఎప్పటికీ ప్రజలకే చెందాలని ఆయన పోరాటం చెప్తుందన్నారు.దోపిడీ, అన్యాయం ఎక్కడ ఉన్నా ఎదురు నిలబడాలని చాటి చెప్పిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నఅని తెలిపారు.ఈ విగ్రహం కేవలం రాయి కాదు, మన చరిత్రకు సాక్ష్యం, మన భవిష్యత్తుకు ప్రేరణ, గౌడ కులస్థుల పోరాట పటిమను చూపిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని మన నియోజకవర్గ గౌడ కులస్థులు అందరూ ఏకమై నేడు ఈ పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణకు ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ (రాజ్యసభ) వద్దిరాజు రవిచంద్ర,డి సి సి జిల్లా అధ్యక్షులు జిన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు,మాజీ ఎంపీ మాలోత్ కవిత,సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి విజయసారథి రెడ్డి, విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు జెర్రిపోతుల వెంకన్న,కార్యదర్శి ముత్యం వెంకన్న, ప్రచార కమిటీ కన్వీనర్ చిత్తనూరి శ్రీనివాస్, కమిటీ సభ్యులు, యువజన గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు బండి సతీష్,వివిధ గౌడ సంఘ రాష్ట్ర,జిల్లా నాయకులు, మండల నాయకులు, నాయకులు, మాజీప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

